ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 29, ఫిబ్రవరి 2024 16 పేజీలు


# హామీలన్నీ అమలు చేస్తాం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



2వ పేజీలో...





## రుద్రంకోట లిఫ్ట్ రద్దుకాకుండానే మరోదానికి పునాదులా

## సర్కార్‌కి ధీమా ఉన్నా సాంకేతిక అవరోధాలమాటేంటి

## పొంతనలేని పాలన మూలానే అనర్థాలు

## సీతారామ ఎత్తిపోతల గమ్మయెటు

# ప్రభుత్వ విధానాలకు.. పద్ధతులుండవా?

## ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల విషయంలో ఇంత నిర్లక్ష్యమా

ప్రభాతవార్త ప్రతినిధి-ఖమ్మం

సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ని ఎటునుంచి చూసినా ప్రతికూలతలే గోచరిస్తున్నాయి. ఏక్షణాన ఈ డిజైన్ తలంపు నాటి సర్కార్ మదిలో మెదిలిందోగానీ., ఐదేళ్ళవుతోంది దీని గురించి ఎక్కడా ఒక్క మంచిమాట లేదు. నిధుల వినియోగం మొదలు పనుల్లో నాణ్యత., పర్యవేక్షణ., ఇలా అన్ని పారామీటర్లలోనూ ఆరోపణలు-విమర్శలే. ఈ పరంపర కొనసాగుతుండగా.,ఇందులో మరో విచిత్రం బయటపడింది. తెలంగాణా ఏర్పడక ముందు ప్రగతిలో ఉన్న దుమ్ముగూడెం రాజీవ్‌సాగర్-రుద్రంకోట ఎత్తిపోతల పథకాలను., కెసిఆర్ 2014లో ముఖ్యమంత్రి అయ్యాక ఆర్ధాంతరంగా రద్దుచేసి పారేసి, “ఆ ఎత్తిపోతలనే రీడిజైన్” తో “సీతారామాలిఫ్ట్” గా మార్చారన్న విషయం తెలిసిందే. ఐతే ఇక్కడే విస్మయం కలిగించే అంశం వెలుగుచూసింది. ఇప్పటిదాకా మనమంతా ఏమనుకుంటున్నామంటే., రాజీవ్‌సాగర్-ఇందిరాసాగర్ ఎత్తిపోతల పథకాలను అధికారికంగా ఎబాలిష్(రద్దుపరచి) చేసిన తరువాత మాత్రమే సీతారామా రూపకల్పన జరిగిందని భావిస్తున్నాం. నిజానికి ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్లు ఇలానే జరుగుతాయి కూడా. కానీ ఇంతటి ప్రతిష్టాత్మక నిర్ణయంలోనూ నిర్లక్ష్యమే.

2వ పేజీలో...

# ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతం

- తొలిరోజు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీలు
- 10771 మంది విద్యార్థులకు 9833 మంది హాజరు
- తొలిరోజు 938 మంది విద్యార్థులు గైర్హాజరు
- అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- నిమిషం నిబంధన ఉండటంతో వెనుదిరిగిన ఐదుగురు విద్యార్థులు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 28 – ప్రభాతవార్త: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్ష బుధవారం నుంచి ప్రారంభమైంది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 36 పరీక్షా కేంద్రాలను కేటాయించారు. జిల్లా వ్యాప్తంగా 10,771 మంది విద్యార్థులు ఉండగా వారిలో 8227 మంది జనరల్ విద్యార్థులు, 2544 మంది ఒకేషనల్ విద్యార్థులకు హాల్‌టిక్కెట్లు జారీ చేశారు. తొలిరోజు తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం పరీక్ష జరిగింది. అయితే జనరల్‌లో 7828 మంది,




# విద్యార్థుల కోసం.. హెలికాప్టర్ సేవలు

- ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ చొరవ
- గ్రామంలోనే పరీక్ష రాయనున్న 36 మంది విద్యార్థులు
- ఆనందం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు

చర్ల, ప్రభాతవార్త : ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్‌లోని సుక్మా, దంతెవాడ, బీజాపూర్ జిల్లాల సరిహద్దులో ఉన్న జేగురుగొండలో 10వ తరగతి ఇంటర్ విద్యార్థుల ఫైనల్ పరీక్షల సౌకర్యార్థం అక్కడి ప్రభుత్వం ప్రశ్నాపత్రాల తరలింపు కోసం హెలికాప్టర్‌ను వినియోగించనుంది. జేగురుగొండలో ఈ ఏడాది 10వ తరగతి ఇంటర్ పరీక్షలు 36 మంది పరీక్షలు రాయనున్నారు. మార్చి నుండి ప్రారంభమయ్యే పరీక్షల కోసం బుధవారం హెలికాప్టర్‌లో ప్రశ్నాపత్రాలు పంపించారు. రోడ్డు మార్గంలో



2వ పేజీలో...



- ఏప్రిల్ 9 నుంచి ప్రారంభం
- 17న సీతారాముల పరిణయం
- 18న శ్రీరామపట్టాభిషేకం
- ముహూర్తం ఖరారు చేసిన వైదిక కమిటీ
- ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాముని సన్నిధికి రేవంత్‌రెడ్డి

2లో..

# భద్రాద్రిలో.. బ్రహ్మోత్సవాలు

భద్రాచలం, ప్రభాతవార్త : తెలుగువారి ఇలవేల్పు భద్రాద్రి రాముడు ...! శ్రీసీతారాముల కళ్యాణం వైభోగమే ...! ఆ చూడ ముచ్చటైన జంట పెళ్ళి ముహూర్తం ఖరారైంది ...! ఏప్రిల్ 17న శ్రీసీతారాముల కళ్యాణం, ఏప్రిల్ 18న శ్రీరామ పట్టాభిషేక వేడుక జరగనుంది ...! శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు భద్రగిరి సిద్ధం అవుతోంది ...! గత పదేండ్లుగా బ్రహ్మోత్సవాలు బీఆర్ఎస్ హయాంలో జరగగా ... ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వం వేడుకలను జరిపించనుంది ...! ఇప్పటికే శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు సంబంధించి వివిధ పనులు చేపట్టేందుకు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం టెండర్‌లను ఖరారు చేసింది...! ఉగాది రోజున బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందజేయనున్నారు ...! గత తొమ్మిదేండ్లుగా భద్రాద్రిలో జరిగిన కళ్యాణానికి నాటి సీఎం కేసిఆర్ హాజరు కాకపోగా ... ఈ సారి సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి భద్రాద్రి బ్రహ్మోత్సవాలకు హాజరవుతారన్న ప్రచారం ఊపందుకుంది...!

# ప్రభుత్వ విధానాలకు పద్ధతులుండవా ?

(మొదటి పేజీ తరువాయి..)

మనమెలా చేస్తేమాత్రం మనల్ని అడిగేదెవడు ? అడిగినా సమాధానం చెప్పేదెవడు ? అన్నట్లుగా నియంతలా వ్యవహరించినట్లు కనిపిస్తున్నది. పాత ప్రాజెక్టులు ఫోర్స్‌లో ఉండగానే.,సీతారామా కి ముఖ్యమంత్రి హోదాలో కెసిఆర్ 13.02.2016 తేదీన పునాదులు వేయడం విడ్డూరం. జిఓ ఎంఎస్ నెంబర్: 11/సిఎడి(ప్రాజెక్ట్స్)-3/ తేది: 0902.2017 ద్వారా "రుద్రంకోట-దుమ్ముగూడెం రాజీవ్‌సాగర్" ఎత్తిపోతల పధకాలను రద్దు చేస్తున్నట్లు కెసిఆర్ సర్కార్ ఉత్తర్వులు ఇచ్చింది. అంటే దీనికి ఏడాదిముందరే సీతారామాలిఫ్ట్‌ఇరిగేషన్ కి నాటి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయడం ఇక్కడ విశేషం. ఒక ప్రాజెక్ట్ ఫోర్స్‌లో ఉండగానే, దాన్ని రద్దుపరచకుండానే, డిజైన్లు ఎలా మారాయో నాటి ఇంజనీర్లే శెలవివ్వాలి. అలా డిజైన్లు మారకుండా కొత్త ప్రాజెక్ట్ ఎలా పుట్టుకొచ్చిందో ఏలినవారిమదికే తెలియాలి.

### పర్యావరణ అనుమతులు లేకుండానే పనులు ప్రారంభం

ఇందులో ఇంకో తెంపరితనాన్ని చూడవచ్చు. కెసిఆర్ సార్ సీతారామాలిఫ్ట్ కి 13.02.2016 నే ఫౌండేషన్ స్టోన్ వేశారని కదా ఇందాక చెప్పుకున్నాం. ఆనాటికి పాత రెండు ప్రాజెక్టులు రద్దు కాలేదు కదా.,ఈ సీతారామాలిఫ్ట్‌కి ఆ తేదీకి అసలు "పర్యావరణ అనుమతులే రాలేదు". అనుమతులు సంగతి దేవుడెరుగు ప్రక్రియే మొదలు కాలేదు. రాజ్యసభసభ్యులు నీరజ్‌శేఖర్ 28.03.2022 తేదీన ప్రశ్న నెంబర్: 2803 కింద ఆ సభలో వేసిన ఒక ప్రశ్నకు కేంద్ర జలశక్తి సహాయ మంత్రి బిశ్వేశ్వర్‌తుడి సమాధానం చెప్పారు. భారతదేశ వ్యాప్తంగా కొత్త ప్రాజెక్ట్‌లకు ఇచ్చిన అనుమతుల వివరాలను ఆప్రశ్నలో అడిగారు. ఈ సమాధానంలో తెలంగాణాలోని సీతారామాలిఫ్ట్ కి కూడా పర్యావరణ అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. దానికి సంబంధించిన సమగ్ర వివరాలను కూడా రాజ్యసభ వెల్లడించింది. దాని వివరాలేమంటే.,04.08.2017న టిఓఆర్ ద్వారా ఎన్విరాన్‌మెంట అండ్ క్లయిమేట్‌ఛేంజ్-కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖ సీతారామాలిఫ్ట్ అనుమతుల కోసం పబ్లిక్‌హియరింగ్ కి ఆర్డర్ చేసిందట. 02.07.2018 తేదీన పలు దినపత్రికల్లో ఈవిషయాన్ని బహిరంగ పరిచారు. తదనుగుణంగా "ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ ఎసెస్‌మెంట్(ఈఐఎ)-2016" "ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ ప్లాన్(ఈఎంపి)" ల కోసం తెలుగు-ఇంగ్లీష్ భాషల్లో ముద్రణ జరిగింది. ఇలా పలుదశల తంతు ముగిసి ఈ లిఫ్ట్ ఇరిగేషన్ కి 09.01.2019 తేదీనాడు పర్యావరణ అనుమతులు లభించాయని రాజ్యసభలో మంత్రి వెల్లడించారు. మరి మూడేళ్ళముందరే ముఖ్యమంత్రి శకుస్థాపన ఎలా చేస్తారు ? ఎలాగూ రేపయినా అనుమతులు వచ్చేవే కదా.,భూమిపూజ చేస్తే తప్పేంటి అని సమర్ధించుకోవచ్చు. పర్యావరణ అనుమతులు లేకుండా పనులు మొదలెడితే.,"సీతమ్మసాగర్ బ్యారేజ్" పరిస్థితి ఏమయిందో చూశారుగా. ఇప్పటికా దానికోదారి లేదు. కొందరు వ్యక్తులు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్లో కేసు వేశారుకాబట్టి, ఇది చిక్కుల్లో పడింది. అనుమతులు లేకుండా పనులు ఎలా మొదలెట్టారని ఎన్‌జిటి తెలంగాణా ప్రభుత్వానికి నోటీసులు కూడా జారీ చేయడం మనకు తెలిసిందే. సీతారామాలిఫ్ట్ విషయంలో ఎవరూ ట్రిబ్యునల్‌కి వెళ్ళలేదు కాబట్టి, అనుమతులు లేకున్నా గప్‌చుప్‌గా వ్యవహారం సాగిస్తూ సరే చివరికి ఎలాగో అనుమతులు వచ్చిపడ్డాయి. అందువల్ల అంతా మనం అనుకున్నట్లే జరుగుతుందని ప్రభుత్వం భావించి, గుడ్డిగా 2016లోనే శంకుస్థాపన చేయడమంటే.,ఇంతంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టల విషయాల్లో ఎలా చిన్నపిల్లల ఆటల మాదిరి ప్రవర్తించారో, వీళ్ళకి ఎంత సీరియస్‌నెస్ ఉన్నదో అవగతమవుతున్నది.

### అటవీ మళ్ళింపులూ యదాతథం

వైఎస్ రాజశేఖరరెడ్డి రూపొందించిన రాజీవ్‌సాగర్ దుమ్ముగూడెం పథకానికి సంబంధించి.,తెలంగాణా వచ్చాక కూడా అటవీమళ్ళింపుల ప్రక్రియని కొనసాగించడం గమనార్హం. ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ నెంబర్: ఎల్‌ఆర్‌నెంబర్: జె-12011/32/2006-1ఎ1 తేది: 28.07.2006 ద్వారా అటవీ క్లియరెన్స్ నాటి రెండు ఎత్తిపోతల పథకాలకు ఆర్గర్ వచ్చింది. ఇల్లందు ఆర్‌ఎఫ్, చాతకొండ ఆర్‌ఎఫ్, కొత్తగూడెం డివిజన్ ల లోని 65.0713 హెక్టార్ల అటవీభూమి డైవర్షన్ కోసం, ప్యాకేజి 1/1, 33, 1/2007 లపై తెలంగాణా ప్రభుత్వం పేరిట "ఫామ్ ఎ అప్లికేషన్ అండర్‌సెక్షన్-2 ద్వారా అప్రూవల్‌కి ప్రొసీడింగ్స్" నడిపారు. వైల్డ్‌లైఫ్ ఫారెస్ట్ లా ౹ యండ్ ఫర్ గ్రావిటీ అప్రోచ్‌కోసం మొత్తం 194.2229 హెక్టార్ల మొత్తం భూమికి ప్రయత్నాలు తెలంగాణా వచ్చాక కూడా జరిగాయి. ఇదంతా ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే.,ఓపక్క సీతారామాలిఫ్ట్ అంటున్నారు.,మరోపక్క పాత రుద్రంకోట-రాజీవ్‌సాగర్‌లు రద్దంటున్నారు,.,మరోవైపు ఇలా పాత ప్రాజెక్టలకు కెసిఆర్ సర్కార్‌లోనే ప్రొసీడింగ్స్ నడిపారు. ఐతే ఈ ఫైల్‌మీద ఎక్కడా సంవత్సరం లేదు. 1.ఇఇ-డిజిపి డివిజన్ నెంబర్:1 సోమూగూడెం పాల్వంచ 2.ఎస్ఈ-డిజిపిసర్కిల్ టేకులపల్లి,ఖమ్మం 3.ఎస్ఇ-నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ క్యాప్‌ఆఫీస్,హైద్రాబాద్, ఈ ముగ్గురు అధికారులూ ఈ ఫామ్-ఎ అప్లికేషన్ అప్రూవల్ కోసం జారీచేసిన కాపీలో కింద భాగాన సంతకాలు చేశారు. ఎవ్వరూ కూడా సంవత్సరాన్ని మెన్షన్ చేయలేదు. ఒక్క సిఈ మాత్రం "ఫిబ్రవరి నాలుగు" అని తెలిపేలా 4/2 నెంబర్‌ని తన సంతకం కింద చూపారుగానీ, ఆయనా సంవత్సరం వేయలేదు. ఇది యాధృచ్ఛికంగా జరిగిందా లేక ఇందులో ఏదైనా మతలబు ఉన్నదా అనేది తెలియడంలేదు.

ఈవిషయాన్ని ఎందుకు చెబుతున్నామంటే తెలంగాణా ఏర్పడ్డాక కూడా రాజీవ్‌సాగర్ దుమ్ముగూడెం పథకానికి సంబంధించిన ఏర్పాట్లు కొనసాగాయని వివరించడానికి. ఇలా అడుగడుగునా ఈ పథకంలో అన్నీ లొసుగులే. రేపటినుంచీ సత్తుపల్లి ట్రంక్ కి సంబంధించిన ఆసక్తికర అంశాలను సీరియల్‌గా వెల్లడించడం జరుగుతుంది.

# భద్రాద్రిలో బ్రహ్మోత్సవాలు...!

### -ఏప్రిల్ 9 నుంచి బ్రహ్మోత్సవాలు

భద్రాచలం దివ్యక్షేత్రంలో ప్రతి యేటా శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా ఆ గడియలు రానే వచ్చాయి. ఏప్రిల్ 9 నుండి ఏప్రిల్ 23 వరకు వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి నవాహ్నిక తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంకు చెందిన వైదిక కమిటీ ముహూర్తం ఖరారు చేసింది. ఏప్రిల్ 9న చైత్రశుద్ధ పాడ్యమి క్రోధినామ సంవత్సర ఉగాది పండుగ రోజున ఈ వేడుకలకు అంకురారోపణ చేయనున్నారు. ఏప్రిల్ 13న మండల లేఖన, ఏప్రిల్ 14న గరుధ, ధ్వజ, పఠలేఖనం, ఏప్రిల్ 15న అగ్నిప్రతిష్ట, ధ్వజారోహనం, ఏప్రిల్ 16న ఎదుర్కోలు సేవ జరుపుతారు. ఏప్రిల్ 17న మిథిలా ప్రాంగణంలోని కళ్యాణవేదికపై శ్రీసీతారాముల తిరుకళ్యాణోత్సవం నిర్వహించనున్నారు. మరునాడు ఏప్రిల్ 18న శ్రీరామపట్టాభిషేకం జరుపుతారు. ఏప్రిల్ 19న సదస్యం, ఏప్రిల్ 20న తెప్పోత్సవం, చోరోత్సవం, ఏప్రిల్ 21న ఉంజల్ సేవ, ఏప్రిల్ 22న వసంతోత్సవం, ఏప్రిల్ 23న చక్రతీర్థం తదితర పుణ్యకార్యక్రమాలు జరుపుతున్నారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన వేడుకలు అయిన శ్రీసీతారాముల కళ్యాణం, శ్రీరామపట్టాభిషేకం తదితర వేడుకలకు లక్షలాది సంఖ్యలో భక్తులు దేశనలుమూలల నుండి హాజరవుతారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున శ్రీసీతారాముల కళ్యాణమహోత్సవానికి ముఖ్యమంత్రి హాజరుకావడం, శ్రీరామపట్టాభిషేకం రోజున గవర్నర్ హాజరు కావడం తరతరాలుగా వస్తున్న సంప్రదాయం. అయితే గత పదేండ్లలో టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2015వ సంవత్సరంలో మాత్రమే నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ భద్రాద్రి రాముని కళ్యాణానికి హాజరై పట్టువస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను అందించారు. తదుపరి తొమ్మిదేండ్లు ఈ వేడుకలను మాజీ సీఎం కేసిఆర్ హాజరుకాలేదు. ఈ విషయంపై ప్రతి ఏటా పెద్ద దుమారమే లెగుస్తోంది. అయితే ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. తెలంగాణ సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి ఈ వేడుకలకు హాజరవుతారన్న ప్రచారం జరుగుతోంది. అయితే ఎంపీ ఎన్నికలు అదే సమయంలో వస్తే ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయినప్పటికి కూడా సీఎం రేవంత్‌రెడ్డి హాజరవుతారని తెలుస్తోంది. శ్రీరామపట్టాభిషేకానికి మాత్రం ప్రతి ఏటా రాష్ట్ర గవర్నర్‌లు హాజరుకావడం సంప్రదాయంగా వస్తుంది.

### -ఏప్రిల్ 9 నుంచి నిత్యకళ్యాణాలు నిలిపివేత

ఏప్రిల్ 9 నుండి 23 వరకు స్వామి వారి నిత్యకళ్యాణాలు నిలిపివేస్తున్నారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో దేవస్థానం ఈ నిర్ణయం తీసుకుంది.

అంతేకాకుండా ఏప్రిల్ 9 నుండి 23 వరకు దర్బారు సేవలు కూడా జరపబడవని, ఏప్రిల్ 9 నుండి మే 1 వరకు పవళింపు సేవలు కూడా జరవబడవని దేవస్థానం పేర్కొంది. ఏప్రిల్ 17న శ్రీరామపునర్వసు దీక్ష ప్రారంభం కానుంది. మే 13న శ్రీరామపునర్వసు దీక్ష విరమణ, రథోత్సవం నిర్వహించనున్నారు.

# త్రివేణిలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**ఖమ్మం విద్యావిభాగం,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త ః**

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని త్రివేణి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సైన్స్ దినోత్సవంలో విద్యార్థినీ విద్యార్థులు అనేక రకాలపైన ప్రాజెక్టు నమూనాలను తయారుచేసి ప్రదర్శనకు ఉంచారు. సహజ నీటి శుద్ది పద్దతులు, కృత్రిమ అవయవాల నిర్మాణం, రోబోటిక్ ఇంజనీరింగ్ టెక్నిక్ ఆహార పదార్థాల కల్తీ నివారణ, శరీర అవయవాల పనితీరును తెలిపే మోడల్స్ ఇంకా అనేక రకాలైన జీవ నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్బంగా పాఠశాల డైరెక్టర్ డా౹7 గొల్లపూడి వీరేంద్రచౌదరి మాట్లాడుతూ... సర్ సీవీ రామన్ భౌతిక శాస్త్రానికి చేసిన సేవలకు గాను వారు పొందిన నోబెల్ బహుమతి ద్వారా ప్రపంచానికి భారతీయ శాస్త్రవేత్తలు యొక్క గొప్పతనాన్ని చాటి



చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, పాఠశాల సీఆర్వో కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తాపా, అశోక్, క్యాంపస్ ఇన్‌చార్జ్ చార్లెస్, సందీప్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలు ప్రశాంతం

(మొదటి పేజీ తరువాయి..)

ఒకేషనల్‌లో 2005 మొత్తం కలిపి 9833 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. అయితే జనరల్‌లో 399 మంది, ఒకేషనల్‌లో 539 మంది విద్యార్థులు కలిపి 938 మంది గైర్హాజరైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారిణి సులోచనారాణి తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు తగిన ఏర్పాట్లు చేశారు. తాగునీటి సౌకర్యంతో పాటు పరీక్షా కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. తొలిరోజు పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీసీ కెమేరాల పనితీరును పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను పరిశీలించారు. సిబ్బందికి, అధికారులకు పలు సూచనలు చేశారు.

### - నిమిషం నిబంధన ఉండటంతో వెనుదిరిగిన ఐదుగురు విద్యార్థులు

ఇంటర్ పరీక్షలకు నిమిషం నిబంధన అమలు చేయడంతో ఉదయం 9 గంటల తర్వాత వచ్చిన విద్యార్థులను సిబ్బంది పరీక్షా కేంద్రంలోకి అనుమతించలేదు. జిల్లా వ్యాప్తంగా మొత్తం ఐదుగురు విద్యార్థులు ఆలస్యంగా పరీక్షా కేంద్రాలకు రావడంతో వెనుదిరగాల్సి వచ్చింది. అధికారులకు ఎంత బ్రతిమాలుకున్నా కానీ కనికరించలేదు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పరీక్షా కేంద్రాలకు వంద మీటర్లలోపు ఎవరూ గుమికూడకుండా, ఇతరులు ఎవరూ పరీక్షా కేంద్రంలోకి రాకుండా సిబ్బంది పరిశీలించారు. తొలిరోజు పరీక్షలు కావడంతో పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. విద్యార్థులను నిశితంగా పరిశీలించి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, వాచ్‌లు, సెల్‌ఫోన్లను పరీక్షా కేంద్రంలోకి అనుమతించలేదు.

# విద్యార్థుల కోసం హెలికాప్టర్ సేవలు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వ వాహనాలలో ప్రశ్నాపత్రాలు తరలించాలంటే మావోయిస్టులతో ప్రమాదం పొంచి ఉంది. అందుకే అక్కడి ప్రభుత్వం పరిపాలన విమాన మార్గాన్ని ఎంచుకుంది. జేగురుకొండ ఏరియా మావోయిస్టుల కంచుకోట. ఈ ప్రాంతాన్ని మావోయిస్టుల ఉప రాజధాని అని పిలుస్తుంటారు. దీంతో గత ఏడాది జేరుగుగొండలో పరీక్షా కేంద్రాన్ని ప్రారంభించి ముందు జాగ్రత్త చర్యగా హెలికాప్టర్‌లో ప్రశ్నాపత్రాలను పంపించారు. జేగురుగొండ గ్రామం సుక్మా జిల్లా కేంద్రానికి క్వార్టర్స్ 94 కిలోమీటర్ల దూరంలో ఉంది. గతంలో ఇక్కడి విద్యార్థులు పరీక్షలు రాయడానికి నానా అవస్థలు పడేవారు. పరీక్షల సమయం వచ్చిందంటే మూడు నుండి నాలుగు రోజుల ముందు 60.కిమీ దూరంలో ఉన్న దోర్నపాల్‌కు వెళ్ళేవారు. సుమారు నెల రోజులు అక్కడే ఉండి పరీక్షలు రాసేవారు. గత ఏడాది నుండి జేగురుగొండలోనే పరీక్షా కేంద్రాన్ని ప్రభుత్వం యంత్రాంగం ప్రారంభించింది. దీంతో ఈ ఏడాది 36 మంది విద్యార్థులు సొంత గ్రామంలోనే పరీక్షలు రాయనున్నారు. విద్యార్థులు సౌకర్యార్థం గ్రామంలోనే పరీక్షా కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# హామీలన్నీ అమలు చేస్తాం

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని, ప్రజా సమస్యల పరిషార్కమే లక్ష్యంగా మార్పు కోసమే ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామని రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మరికొద్ది రోజుల్లోనే ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. బుధవారం మంత్రి పాలేరు నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని మహ్మదాపురంలో రూ.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న గిరిజన మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పదవులు, అధికారం శాశ్వతం కాదని, పదవులు ఉన్నా, లేకున్నా ప్రజలు తనను గుండెల్లో పెట్టుకుని చూసుకున్నారని అన్నారు. ఆరు గ్యారంటీల్లో ఉచిత బస్సు పథకం, రాజీవ్ ఆరోగ్యశ్రీలో రూ.10 లక్షలు, రూ.500 గ్యాస్, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంట్ అందిస్తున్నామన్నారు. మరో రెండు కార్యక్రమాలు త్వరలో అమలు చేస్తామన్నారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులో తప్పులు ఉంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ధరణిలో వచ్చిన రెండు లక్షల నలబై ఐదువేల అప్లికేషన్లు పరిష్కరిస్తామన్నారు. తెల్ల రేషన్ కార్డులు త్వరలోనే ఇస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు రూ.2500 త్వరలోనే ఇస్తామన్నారు. మొన్నటి వరకు అధికారంలో ఉండి 7 లక్షల కోట్లు అప్పులు చేశారని అన్నారు. గత పాలకులు ప్రాజెక్టులను చిత్తశుద్ధితో కట్టామని చెపుతున్నారని తప్పా, చేసిన తప్పులు ఒప్పుకోవడం లేదని అన్నారు. ఎన్నికలో సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు పరుస్తామన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన నష్టాన్ని సరిదిద్దే పనిలో ఉన్నామన్నారు.

ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి గ్రామంలో రూ.2.65 కోట్ల వ్యయంతో నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డు మినీ స్టేడియం నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. 5 ఎకరాల్లో గ్రీన్‌ఫీల్డు మైదానం ఏర్పాటు చేస్తున్నామని, క్రీడా వసతి గృహం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పాలేరును ప్రగతి పథంలో ఉంచడమే ధ్యేయమని, మార్పు కోసమే ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామన్నారు. ఇచ్చిన ప్రతి మాట నెరవేరుస్తామన్నారు. మరికొద్ది రోజుల్లోనే ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ప్రారంభిస్తామని, నిత్యం 16 గంటలు కష్టించి పని చేస్తున్నామని, అందుబాటులో ఉండడం లేదని భావించవద్దన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.

# డిప్యూటీ సిఎం చొరవతో సిసి రోడ్డు నిర్మాణం

## శంకుస్థాపన చేసిన చేబ్రోలు చిన్నబీరవల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ

*బోనకల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

మండలంలోని చిన్నబీరవల్లి పంచాయతీలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో గ్రామంలో సుమారుగా 30 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. ఆ రోడ్లను గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మాణం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా క్లస్టర్ ఇంఛార్జి చేబ్రోలు వెంకటేశ్వర్లు హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అన్ని విధాలా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేస్తుందని, రాబోయే రోజుల్లో మధిర నియోజకవర్గానికి స్వర్ణయుగమని పేర్కొన్నారు. ఈ గ్రామానికి ఇంకా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో త్వరలో ప్రగతి భవన్‌కు వెళ్లి



మంజూరు కోసం దరఖాస్తు చేయనున్నట్లు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గతం బాలరాజు, కార్యదర్శి భూశిరాజు, సహాయ కార్యదర్శి ఖమ్మంపాటి యేహాన్, కోశాధికారి మర్స కట్ల సంజీవరావు, సభ్యులు బుద్ద భూపాల్,సోమ శాంతయ్య, తోటమాల రవి,గుజుజ ఆనందరావు, తెలగపల్లి వీరయ్య కోటపర్తి సతీష్, దీరిపురపు సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకులు పిల్లి రాహుల్, మాజీ సర్పంచ్ కొప్పుల పెద్ద కాంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఫిజియోథెరపీ శిబిరం విజయవంతం

*చింతకాని, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గల దివ్యాంగ బాలబాలికల భవిత కేంద్రంలో చిన్నారులకు ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరం బుధవారం విజయవంతం అయింది. చింతకాని మండలం పరిధిలోని ప్రత్యేక అవసరాలు గల 0-18 ఏండ్ల లోపు శారీరక దివ్యాంగ చిన్నారులకు, పుట్టకతో శరీర వైకల్యం గల చిన్నారులకు, పాక్షిక పక్షవా సమస్యల వల్ల కూర్చోవడం, నడవడం, నిలబడడం, శరీరంలో కండరాల మధ్య సరైన సమన్వయం లేకపోవడం వల్ల తమ పనులు తాము చేసుకోవడంలో ఇబ్బంది పడే చిన్నారులకు మండల విద్యాశాఖధికారి మోదుగు శాంసన్ పర్యవేక్షణలో



ఉచితంగా తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ వారి సహాయ సహకారంతో లచ్చగూడెంలోని హైస్కూల్ ప్రాంగణంలోని భవిత కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అవసరాలు గల బాలబాలికలు వారి తల్లిదండ్రులతో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ వైద్యురాలు డాక్టర్ జి.వసంత, మండల దివ్యాంగ చిన్నారుల సమన్వయకర్తలు, కవికొండల శ్రీనివాస్,



కృష్ణారావు, ఐఈఆర్‌పి భూక్యా దస్లీ, కేర్ టేకర్ ఏ.లలిత్ కుమారి, అంగన్‌వాడీ ఆయా లచ్చమ్మ, పాల్గొన్నారు. చిన్నారి దివ్యాంగ బాలబాలికలకు ప్రభుత్వం ద్వారా లభించే అన్ని పథకాల గురించి మరింత సమాచారం కోసం ఈ కింది వారిని సంప్రదించాలని కోరారు. కె. కృష్ణారావు 6302504068, బి.దస్లీ, 9701611706, డాక్టర్ జి.వసంత 9618608929లను సంప్రదించాలన్నారు.

# ఖమ్మంపార్లమెంట్ నియోజకవర్గ సమావేశాన్ని జయప్రదం చేయాలి: హేమంతరావు

*చింతకాని, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

మార్చి 4న ఖమ్మంలో జరిగే సిపిఐ ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు పిలుపునిచ్చారు. బుధవారం చింతకాని సిపిఐ మండల పార్టీ కార్యాలయంలో రాసాల మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన చింతకాని మండల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 4న రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అనుసరించే రాజకీయ విధానంపై పార్టీ తీసుకునే నిర్ణయాలపై ఖమ్మం ఎంబి గార్డెన్స్‌లో సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ



నియోజకవర్గ పరిధిలోని మండల కౌన్సిల్ సభ్యులు, గ్రామ కార్యదర్శులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. పార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ ఈ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశిబరావుతోపాటు రాష్ట్ర నాయకులు పాల్గొనున్న సమావేశంలో పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని సమావేశానికి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, కొండపర్తి గోవిందరావు, ఏపూరి రవీంద్రబాబు, తోట రామాంజనేయులు, మండల కార్యదర్శి పావులూరు మల్లిఖార్జున్‌రావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పగిడిపల్లి ఏసు, కూచిపూడి రవి, అబ్బూరి మహేష్, మండల సహాయ కార్యదర్శి దూసరి గోపాలరావు, మండల కార్యవర్గ సభ్యులు వెకంట నర్సయ్య, మార్గంశ్రీను, యాదగిరి అజయ్ కుమార్, జానకి రాములు, కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగబాబాలకు దేహశుద్ధి

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

ఇద్దరు దొంగ బాబాలకు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన సంఘటన మల్లాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. దొంగ బాబాల రూపంలో ఇద్దరు వ్యక్తులు గ్రామంలో ప్రవేశించి బిక్షాటన పేరుతో ఊర్లో తిరుగుతూ గ్రామంలోని ఒక వ్యక్తి ఇంట్లోకి వెళ్లి ఆ వ్యక్తికి కష్టాలు పోయి మంచి జరిగే విధంగా పూజలు చేస్తామంటూ మాటల్లో పెట్టి ఇంట్లో నుంచి రూ.2వేలు దొంగలించి వెళుతుండగా అనుమానం వచ్చిన ఆ వ్యక్తి కేకలు వేయగా చుట్టుపక్కల గ్రామస్తులు ఆఇద్దరు దంగ బాబాలను పట్టుకొని విచారించగా వారి దగ్గర నుంచి రూ.2వేలు దొరకడంతో గ్రామస్తులు ఆ దొంగ బాబాలకు దేహ శుద్ధి చేసి పంచాయతీలో నిర్భంధించి పోలీసులకు సమాచారంచేరవేయడంతో వారిని అదుపులోకి తీసుకున్నట్టుగా తెలిపారు.

## మంత్రి పొంగులేటి పర్యటనను జయప్రదం చేయండి

*ఇల్లెందు, ప్రభాతవార్త:*

రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, ఐఅండ్‌పీఆర్ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇల్లెందులో నిర్వహించే మహబూబాబాద్ పార్లమెంట్ స్థాయి సన్నాహక సమావేశానికి హాజరవనున్నట్లు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు తెలిపారు. గురువారం స్థానిక జేకే క్రీడామైదానంలో నిర్వహించనున్న ఈ సమావేశానికి ఇల్లెందు నియోజకవర్గస్థాయి పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువకులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## నేరాలు-దారుణాలు

### అనుమానాస్పదస్థితిలో యువకుడు మృతి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:*



చెరువుమాధారం చెరువులో చేపలు పట్టేందుకు వెళ్ళిన అదే గ్రామంకు చెందిన దాసరి శివ (23) అనే యువకుడు అనుమానాస్పద స్థితిలో శవమై బుధవారం స్థానికులకు కన్పించాడు. చెరువుమాధారం చెరువులో గత రెండు రోజులుగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వారు చేపల వేట సాగించారు. ఆతర్వాత, చెరువు 'ఈడు' పోయిందని వారు వదిలేసారు. దీంతో గ్రామంకు చెందిన వారే కాక, ఇతర గ్రామాలకు చెందిన వారు సైతం గత మంగళవారం రాత్రి చెరువులోకి దిగి చేపలు పట్టే కార్యక్రమం చేపట్టారని గ్రామస్తులు చెప్పారు. ఇదే చేపల వేటకు వెళ్ళిన గ్రామంకు చెందిన దాసరి శివ అనే యువకుడి మృతదేహం చెరువులో శవమై లభించింది. దీంతో దాసరి శివ మృతి పై గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చేపల వేటకు వెళ్ళిన దాసరి శివను చెరువుకు సంభందించిన మత్స్య సొసైటీ వారే కొట్టి చంపి ఉంటారని మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. మృతుడు దాసరి శివ మృతి పై పోలీసులు సమగ్ర విచారణ జరపి, తగిన న్యాయం చేయాలని, ఇందుకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, మృతుడి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేసారు.

### ఘనంగా సైన్సు దినోత్సవ వేడుకలు



*చింతకాని, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

మండలంలోని నాగులవలంచ శ్రీ గ్లోబల్ హైస్కూల్‌లో జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎన్నకుళ్ల దివాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సైన్సు పట్ల మక్కువను పెంచుకోవాలని పాఠశాల విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు చేపట్టిన పలు సైన్సు ప్రయోగాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా మానవ శ్వాస వ్యవస్థ, ఫుడ్ న్యూట్రియన్, న్యూట్రియన్స్, హ్యూమన్ ఆర్ట్స్, వాటర్ ప్యూరిఫికేషన్, గ్రాస్ కట్లర్, వాక్యూమ్ క్లీనర్, ఎయిర్ ప్రెజర్ పంప్, ఎడిషన్ వర్కు, మోడల్ ఫస్ట ఎయిడ్ కిట్, మేకింగ్ ఆఫ్ మస్కిటో, రిమూవింగ్ మైక్రో స్కోప్, సోలార్ సిస్టమ్, సైన్సు ఆర్గాన్స్ డే, అండ్ నైట్ వర్కింగ్ నెర్వలిల్స్, ఫొటో సింథసిస్, ఇండియన్ కరెన్సీ, హ్యూమన్‌కిడ్నీ, ఇంకా ఎన్నో ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తన్నీరు రామారావు, ఉపాధ్యాయులు తిరుపతిరావు, పవన్ కుమార్, మురళీ, మహేశ్వరి, కోటి, దీపికి, సుష్మ, సాహితి, విద్యార్థులు, పాల్గొన్నారు.

### తునికాకు సేకరణకు చర్యలు చేపట్టాలి

*ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త:*



ప్రభుత్వం తునికాకు సేకరణను తక్షణమే చేపట్టాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు తుపాకుల నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. తునికాకు టెండర్లు నిర్వహించాలని, 50అకుట కట్టకు రూ.5 చెల్లించాలని కోరుతూ ఎఫ్ఆర్‌వోకు వినతి పత్రాన్ని బుదవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం సమీపిస్తుండటంతో రైతుల జీవనోపాధైన తునికాకు సేకరణకు వెంటనే టెండర్లను పూర్తి చేసి మోడెంను నరికించాలని అన్నారు. ఇతర పనులకు గతరేట్లపై 30 పెంచాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న బోనస్‌ను వెంటనే చెల్లించాలని ప్రమాదవశాత్తు మరణించిన గిరిజన కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎట్టి నర్సింహారావు, మోకాళ్ల కృష్ణ, ఎల్.చిన్నస్వామి, పూణెం కోటన్న, కొక్కు సారంగపాణి, నాగేశ్వర్‌రావు, నరాటి వెంకన్న, మోహన్‌రావు తదరితతరులు పాల్గొన్నారు.




## రైతులు పీఎంకిసాన్‌కు ఆధార్‌లింక్ చేసుకోవాలి

### -రైతులకు అవగాహన కల్పించిన డీఏవో బాబురావు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



కొత్తగా ఆర్వోఎఫ్వార్ పట్టాలు పొందిన ప్రతి ఒక్కరూ పీఎం కిసాన్ వెబ్‌సైట్‌కు ఆధార్‌లింగ్, ఏ కేవైసీ, ఎన్‌పీసీఐ చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి వీ.బాబురావు రైతులకు అవగాహన కల్పించారు. బుధవారం పట్టణంలోని రైతు వేదిక నందు డివిజన్‌స్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమం జరగగా ఏడీఏ సుధాకర్‌రావు, వ్యవసాయ అదికారి అనిల్‌కుమార్, శివరామప్రసాద్, మూడు మండలాల ఏఈవోలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఏవో మాట్లాడుతూ .. రైతులు రైతు వేదికలందు కానీ, మీ సేవా సీఎస్‌సీ సెంటర్ నందు త్వరగా లింక్ చేయించుకోవాలని, అప్పుడే పీఎం కిసాన్ డబ్బులు మీ ఖాతాలలో జమ అవుతాయని తెలియజేశారు. అనంతరం దుమ్ముగూడెం మండలంలోని ప్రగళ్ళపల్లి గ్రామం వెళ్ళి పంట వేసిన రైతు పొలాలను సందర్శించారు. ఏఈవోలు పంట నమోదు సరిగ్గా చేస్తున్నారా లేదా అని ఫీల్డ్‌కు వెళ్ళి సర్వే నెంబర్‌ల వారీగా నమోదు చేయాలని సూచించారు.

## నిస్వార్థ ప్రజా సేవకుడు కామ్రేడ్ కొండలరావు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



నిస్వార్థ ప్రజా సేవకుడు కామ్రేడ్ కొండలరావు అని, ఆయన స్ఫూర్తితో పార్టీ బలోపేతానికి కృషి చేయడమే ఆయనకు మనమిచ్చే ఘననివాళి అని సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు, రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు చిటికెన ముసలయ్యాలు అన్నారు. సీపీయం మాజీ పట్టణ కమిటీ సభ్యుడు, రజక వృత్తిదారుల ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు అమరజీవి కామ్రేడ్ ఐతంరాజు కొండలరావు 6వ వర్థంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన 8వ వార్డు మనుబోతుల చెరువు కాలనీలో జరిగింది. ముందుగా కొండలరావు స్థూపం వద్ద పార్టీ పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకుడు రజక వృత్తిదారుల సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ముసలయ్య ఆవిష్కరించారు. కొండలరావు చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బీ.నర్సారెడ్డి, సీనియర్ నాయకులు బీబీజీ తిలక్‌లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు ఎన్.నాగరాజు, కుంజా శ్రీనివాస్, కోరాడ శ్రీనివాస్, శాఖ కార్యదర్శులు అన్నం లక్ష్మీనారాయణ, గుండోజు రాధా, రాజలింగం, సక్కుభాయి, నాగమ్మ, చిట్టెమ్మ, నక్క సాయిరాం, బంటు రామకృష్ణ, రాజమండ్రి వెంకటేశ్వరరావు, అజయ్‌కుమార్, నక్క రాధా, కమలమ్మ, వైష్ణవి, ఆంజనేయమ్మ, సత్యవతి, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## గురుదేవ్ విద్యాలయంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

చర్ల, ప్రభాతవార్త :




జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా గురుదేవ్ విద్యాలయంలో దక్ష పేరుతో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 109 సైన్స్ ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. పర్యావరణం, రోడ్డు భద్రత, పెర్కొలేషన్ డ్రైనేజ్ సిస్టం, ఆహారపు అలవాట్లు, పుస్తకాల సంచి బరువు తగ్గించే సూచనలు, మైక్రో స్కోప్, చంద్రయాన్ -3, ఆటోమెటిక్ ఫౌంటౌన్ తదితర వంటి ఎన్నో అంశాలను విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించి అర్థవంతంగా వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన స్కూల్ సైన్స్ డిపార్టుమంట్ వి.రజనీ, పీ.స్వాతి, మమలి, పీఈటీ సుధాకర్, రాజ్‌కుమార్‌లను ప్రిన్సిపల్ అకాడమిక్ కో.ఆర్డినేటర్ అభినందించారు. అదేవిధంగా మండల విద్యాధికారి ఝుంకిలాల్ ప్రత్యేకంగా అభినందించారు.

# క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

### -ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

భద్రాచలం, ప్రభాతవార్త :

2024 -2025 విద్యా సంవత్సరంకు గాను భద్రాద్రికొత్తగూడెం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో నిర్వహించబడుతున్న రెండు మోడల్ స్పోర్ట్స్ స్కూల్స్ అయిన కిన్నెరసాని (బాలురు), కచనపల్లి (బాలికలు) మరియు వాటర్ స్పోర్ట్స్ బోవేనపల్లి హైద్రాబాద్ నందు 05వ తరగతి ఇంగ్లీష్ మీడియం నందు ప్రవేశాలకు భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు చెందిన విద్యార్థిని, విద్యార్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. 05 తరగతి నందు ప్రవేశం కొరకు 31.08.2024 నాటికి 9 నుండి 11 సంవత్సరాల వయస్సు కలిగిన ఆసక్తి గల గిరిజన విద్యార్థిని, విద్యార్థులు అన్ని ధృవీకరణ పత్రాలతో 05 మార్చి 2024 నుండి 7 మార్చి 2024 తేదీలలో మోడల్ స్పోర్ట్స్ కిన్నెరసాని, పాల్వంచ నందు జరుగు జిల్లా స్థాయి ఎంపికలకు హాజరు కావాలని ఆయన అన్నారు. జిల్లా స్థాయి ఎంపికలలో బ్యాటరీ టెస్టు (9 అంశము) నందు ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు 26 మార్చి2024 నుండి 28 మార్చి 2024 వరకు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని నందు తుది ఎంపికలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు 5వ



తరగతిలో ప్రవేశం కల్పించడం జరుగుతుందని అన్నారు. కావున సంబంధిత వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఇట్టి విషయాన్ని గమనించి ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులను జిల్లా స్థాయి ఎంపికలకు హాజరు అగునట్లు చూడాలని ఆయన అన్నారు. పూర్తి వివరాల కొరకు పీ.మణెమ్మ, ఉపసంచాలకులు గిరిజన సంక్షేమ శాఖ భద్రాచలం బి.గోపాల్‌రావు, క్రీడల అదికారి గిరిజన సంక్షేమ శాఖ ఐటిడిఏ భద్రాచలం 98 48 98 82 0 5ను సంప్రదించాలని ఆయన కోరారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి బుధవారం విజయవాడ ముత్యాలంపాడు వాస్తవ్యులు పంచాలవరపు కామేశ్వరశర్మ, నాగలక్ష్మి లక్ష్మీదంపతులు రూ.1,12,000లను సమర్పించారు. బుధవారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన సూపరింటెండెంట్ నిరంజన్, ఈవో సీసీ వెంకటేశ్వర్లులకు అందజేశారు. అనంతరం అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## క్రాంతి విద్యాలయంలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




ఫిబ్రవరి 28న సి.వి.రామన్ ఎఫెక్ట్‌ని కనుగొన్న జ్ఞాపకార్థం క్రాంతి విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పాఠశాల డైరెక్టర్ సోమరౌతు శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. యంగ్‌మైండ్స్‌లో క్యూరియాసిటీని పెంచడానికి ఎగ్జిబిషన్‌లు వర్క్‌షాపులు, సైన్స్‌ఫేర్ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. శాస్త్రీయ కార్యకలాపాలలో నిమగ్నం అవ్వడానికి విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నాసో పరీక్ష ఫలితాలలో సెయింట్ ఫాల్స్ విద్యార్థుల ప్రతిభ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఇటీవల నిర్వహించిన నాసో పరీక్ష ఫలితాలలో స్థానిక సెయింట్ ఫాల్స్ నుండి ముగ్గురు విద్యార్థులైన డీ.సాయి తేజస్విని రెడ్డి (8వ తరగతి), వి.భావన ప్రియ (4వ తరగతి), ఏ.తనుశ్రీ (3వ తరగతి) విద్యార్థినిలు రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు, బంగారు పతకాలు సాధించి పాఠశాల విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డా.కే.అబ్రహం, ప్రధానోపాధ్యాయురాలు రెవ డా.కే.రాధామంజరిలు మాట్లాడుతూ .. జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా ఈ ఫలితాలు సాధించిన విద్యార్థినిలను అభినందించి, భవిష్యత్తులో నాసో నిర్వహించే వివిధ స్థాయి పరీక్షల్లో కూడా ఉత్తమ ఫలితాలు సాదించాలని ఆకాంక్షించి ఆశీర్వదించారు. విద్యార్థులు కృషి చేయడానికి మార్గదర్శకంగా చేసిన అధ్యాపక బృందాన్ని అభినందించారు.

## వైస్‌ఎంపీపీగా ముత్యాల స్వాతి

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండల ప్రజా పరిషత్ వైస్ ఎంపీపీగా ముత్యాల స్వాతి ఏకగ్రీవంగా ఎన్నికైంది. గతంలో వైస్ ఎంపీపీగా (సీపీయం) పార్టీకి చెందిన కుంజా చిన్నక్క అనారోగ్యం కారణంగా మృతిచెందడంతో ఇళ్ళాళ్ళ వైస్ ఎంపీపీ ఖాళీగా ఉంది. ఈ క్రమంలో అధికారులు వైస్ ఎంపీపీ ఎన్నిక చేపట్టాలని నిర్ణయించడంతో గురువారం ఎంపిక లాంఛనమైంది. సీపీఐ పార్టీ మద్దతుతో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీటీసీ ముత్యాల స్వాతిని వైస్ ఎంపీపీగా ఎన్నికైంది.

## విద్యార్థులు ఎటువంటి భయాందోళనకు గురికాకుండా పరీక్షలు రాయండి

### -ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

భద్రాచలం, ప్రభాతవార్త :

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులు మనసులో ఎటువంటి భయాందోళనలు పెట్టుకోకుండా 10వ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలను పబ్లిక్ పరీక్షలు రాస్తున్నానని మనస్సు దృక్పథంతో పరీక్షలు బాగా రాసి, ఏ గ్రేడ్‌లో పాస్ కావాలని ఐటిడిఏ ప్రాజెక్టు అదికారి ప్రతీక్‌జైన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు మంచిగా రాస్తే మీకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, మనస్ఫూర్తిగా బెస్ట్ విషెస్ తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. శుక్రవారం నుండి 10వ తరగతి ప్రీఫైనల్ పరీక్షలు ప్రారంభం కానున్న సందర్భంగా విద్యార్థి, విద్యార్థులకు విషెస్



తెలియజేస్తున్నానని అన్నారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు సంబంధిత ఉపాధ్యాయులు అన్ని ఏర్పాట్లు చేశారని, విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్ళకు గురి కావద్దని, భయపడవద్దని, నిర్భయంగా దైర్యంగా పరీక్షలు రాయాలని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, 55, వసతి గృహాలు 21, బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు 03, మొత్తం 79 ఇన్స్టిట్యూషన్‌లలో 2591 మంది 10వ తరగతి గిరిజన విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు రాస్తున్నందున, సంబంధిత ప్రధానోపాధ్యాయులు, హస్టల్ వెల్ఫేర్ అధికారులు, విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి ఎంతో ప్రతిష్టాత్మకమైన పరీక్షలను ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్షలు జరుగు సమయంలో విద్యార్థిని, విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యం, అస్వస్థతకు గురి అయితే తగినన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు ఆస్కారం లేకుండా ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించాలని ఆయన తెలుపుతూ, మరి ఒకసారి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు నా యొక్క బెస్ట్ విషెస్ తెలుపుతున్నానని అన్నారు.

# తాత్కాలిక సిఈఓను తొలగించండి

## న్యాయస్థానం పేరుతో రైతుల సొమ్ము వృథా
## డిసిఓ ఆదేశాలు బేఖాతర్
## వారం రోజుల్లో చర్యలు : డిసిఓ

*బోనకల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

సహకార సంఘాల పాలక వర్గాలు కొన్ని సహకార నిబంధనలకు తూట్లు పొడుస్తునపప్నాయి. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారించడమే కాకుండా సహకార ఆదేశాలను సైతం బేఖాతర్ చేస్తూ లక్ష రూపాయల రైతు సొమ్మును వృథా చేస్తున్నాయి. వివరాల్లోకి వెళ్లితే..


బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దాదాపు తొమ్మిదిన్నర కోట్ల రూపాయల ఆర్థిక లావాదేవీలను కలిగి ఉంది. ఈ సంఘానికి రెగ్యులర్ సీఈఓ లేకపోవడంతో రైతుల సొమ్ము పక్కదారి పడుతుంది. ఇప్పటికే న్యాయస్థానాల పేరుతో లక్షలాది రూపాయల రైతుల సొమ్ము వృథా చేశాయి. ఈ నేపథ్యంలో జిల్లా సహకార అధికారి (డిసిఓ) తాత్కలిక సీఈఓగా రోజువారి వేతనంపై పని చేస్తున్న చేవూరి నాగరాజును వెంటనే తొలగించాలని ఫిబ్రవరిలో ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఐదు రోజుల్లోగా అతన్ని తొలగించాలని లేఖలో స్పష్టంగా పేర్కొన్నారు. చేవూరి నాగరాజు కోఆపరేటివ్ నిబంధనలకు విరుద్ధంగా సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారని న్యాయస్థానాల కేసుల కోసం ఇతరత్రా అవసరాల కోసం రైతుల సొమ్మును వృథా చేస్తున్నాడని పాలక వర్గం సభ్యులు ఫిర్యాదు మేరకు తగు పరిశీలన చేసి తొలగించాలని ఆయన ఆదేశాలలో స్పష్టం పేర్కొన్నారు. నోటీసు జారీ అయిన 20



రోజులు దాటినా ఇంత వరకు సీఈఓను తొలగించ లేదని పాలకవర్గ సభ్యులు, రైతులు తెలిపారు. చేవూరి నాగరాజును స్థానిక ఎంపిటిపి (బిఆర్ఎస్) భర్త కావడంతో రాజకీయంగా రైతుల పట్ల తీవ్ర వివక్ష ప్రదర్శిస్తున్నారని గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉండడంతో అధికార పార్టీ నేతలు సహకార అధికారులపై ఒత్తిడి తెచ్చి ఆయనను కొనసాగించేలా చేశారని, రైతులు ఆరోపిస్తున్నారు. ఇపుడు ఒకపక్క బిఆర్ఎస్ నాయకునిగా మరోపక్క సహకార సంఘం సీఈఓగా వ్యవహరిస్తుండడంతో వ్యతిరేకించే రైతులు ఆఖరికి పాలక వర్గ సభ్యులు కూడా వివక్షకు గురవుతున్నారని తద్వారా సొసైటీ నుంచి పొందాల్సి న లబ్దిని పొందలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సహకార సంఘం పాలక వర్గం సభ్యులు డిసిఓ ఆదేశాలను సైతం పట్టించుకోకుండా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నాడని రైతులు అంటున్నారు. సొసైటీ నియమ నిబంధనల ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని మూడేళ్లుగా తాత్కలిక సీఈఓగా పని చేసిన ఆర్థిక లావాదేవీలపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని ఈ సొసైటీ పరిధిలోని రైతులు డిమాండ్ చేస్తున్నారు. క్యాష్ కౌంటర్ ఉండడం ఈ సొసైటీ ద్వారా ధాన్యం, మొక్కజొన్నలను కొనుగోలు చేసిన నేపథ్యంలో లక్ష రూపాయల అవినీతి జరిగిందని సీఈఓ వ్యవహార సరళిపై విచారణ జరిపితే అనేక విషయాలు వెలుగు చూసే అవకాశం ఉందని రైతులు అంటున్నారు. పాలకవర్గ సభ్యులు రైతులు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో పాలకవర్గానికి జిల్లా సహకార అధికారి నోటీసులు జారీ చేసినా స్పందించపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తొలగించిన తర్వాత విచారణ జరిపితే అనేక విషయాలు వెలుగులోకి వస్తాయన్న భయంతోనే తాత్కలిక సీఈఓను పాలక వర్గం కొనసాగిస్తుందన్న ఆరోపణ వినిపిస్తుంది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఇకనైనా రెగ్యులర్ సీఈఓ బ్రాహ్మణపల్లి సొసైటీ రానున్నారని రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

**చర్యలు తీసుకుంటాం : డిసిఓ**

ప్రస్తుత నిబంధనల ప్రకారం జీఓ 44కు అనుగుణంగా అర్హత లేని వారితో సొసైటీ నిర్వహణ జరపకూడదని దీనికి సంబంధించి బ్రాహ్మణపల్లి సహకార సంఘానికి స్పష్టమైన నోటీసు ఇచ్చామని అయినా పాలకవర్గం స్పందించకపోతే వారం రోజుల్లో తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సొసైటీకి సంబంధించి గతంలో పని చేసిన సీఈఓ న్యాయస్థానాన్ని ఆశ్రయించగా పాలకవర్గం కూడా న్యాయస్థానాన్ని ఆశ్రయించిందని ఈ విషయమై న్యాయస్థానానికి కూడా తాము తాత్కలిక సీఈఓ వ్యవహారంపై స్పష్టంగా సమాచారం ఇచ్చామన్నాడు. తాత్కలిక సీఈఓ వర్గం తొలగించని పరిస్థితుల్లో సహకార శాఖ చర్యలు తీసుకుంటుందన్నారు.




## టౌన్ ఎస్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



*మధిరరూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:*

మధిర పట్టణ పోలీస్‌స్టేషన్ నందు ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన నారగబోయిన సంధ్యను బుధవారం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంధ్యను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవికుమార్, ఆదూరి శ్రీనివాస్, నిడమానూరి వంశీకృష్ణ, షేక్.బాజీ, సంపసాల రామకృష్ణ, వరదబోయిన మురళీ, కోటా డేవిడ్ పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్లలో మధిర మునిసిపాలిటీ ముందంజ



*మధిరరూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:*

పన్నుల వసూళ్లలో మధిర మునిసిపాలిటీ ముందంజలో ఉందని మేనేజర్ రవీందర్ తెలిపారు. బుధవారం మేనేజర్ రవీందర్ ఆధ్వర్యంలో మునిసిపల్ సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ ఆస్తి, పంపు, ట్రేడ్ లైసెన్స్ పన్నులను వసూలు చేశారు. మధిర మునిసిపాలిటీలో అన్నివిభాగాల సిబ్బందిని టీంగా ఏర్పరిచి పన్నుల వసూళ్ల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఆర్ఐ రాము, బిల్‌కలెక్టర్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

*మధిరరూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:*

మధిర పట్టణంతోపాటు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బుధవారం సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భరత్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులు



ప్రదర్శించిన ఎగ్జిబిట్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా సైన్స్ పితామహుడు సీవీ.రామన్ చిత్రపటానికి విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి పూలమాలలు వేసి



నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీవీ.రామన్ చేసిన సేవల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, ఉమ, డీన్ రవీందర్‌రెడ్డి, స్రవంతి, రమేష్, నాగరాజు, పాషా, గణేష్, అజీమ్, హెప్సిభా, శశికళ, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో...**

మండల పరిధిలోని ఆత్కూరులో శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్‌లో నేషనల్ సైన్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ పితామహుడు సీవీ.రామన్ చిత్రపటానికి స్కూల్ కరస్పాండెంట్ బట్టా అంజన్‌బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిట్స్ ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు బహుమతులు



అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సీహెచ్.చందు, జగన్, ఉదయ్, విజయలక్ష్మి, ఉషా, సుధా తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి



*మధిరరూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:*

వచ్చేనెల నాల్గోతేదీన ఖమ్మం ఎంబీ గార్డెన్స్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాలస్థాయి జనరల్ బాడీ సమావేశం జరుగుతుందని సీపీఐ రాష్ట్ర నాయకుడు భాగం హేమంతరావు తెలిపారు. బుధవారం మధిర ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆఫీసులో బెజవాడ రవిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ అనుసరించే రాజకీయ విధానంపై నిర్ణయం తీసుకునేందుకు సమావేశాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని నాయకులు, ముఖ్యకార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, తోట రామాంజనేయులు, మందడపు రాణి, మధిర మండల కార్యదర్శి వూట్ల కొండల్‌రావు, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# మన చేతుల్లోనే మన మానసిక ఆరోగ్యం

*మధిరరూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:*

మన చేతుల్లోనే మన మానసిక ఆరోగ్యం సిద్ధిస్తుందని విశ్రాంతి ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరరావు అన్నారు. బుధవారం దెందుకూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో పారామెడికల్ సిబ్బంది ద్వారా టీవీఎం హైస్కూల్, ఎస్సీకాలనీ హైస్కూళ్లలో హెచ్ఎంలు వై.ప్రభాకర్, విజయశ్రీ సహకారంతో పదోతరగతి విద్యార్థులకు మానసిక వత్తిడి,



మానసిక విపత్తులపై సంపూర్ణంగా అవగాహన కలినపంచారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులకు నీతిసూక్తులు, శాస్త్రవేత్తల యొక్క గొప్పతనాన్ని వివరించారు. ఆరోగ్య పర్యవేక్షకుడు లంకా కొండయ్య విద్యార్థులకు ఆరోగ్యంపై జానపద గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు విజయకుమారి, జె.విజయలక్ష్మి, ఆశకార్యకర్తలు మార్తమ్మ, సమీప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవం



**జూలూరుపాడు, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:**
జాతీయ వైజ్ఞానిక దినోత్సవంను జూలూరుపాడు ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులచే వివిధ రకాల సైన్స్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని పాఠశాల హెచ్ఎం లక్ష్మీనర్సయ్య పేర్కొన్నారు. విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి శ్రీనివాసరావు, శాంతకుమారి, లలిత, కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉచిత ఉపాధి శిక్షణా తరగతులు

**చంద్రుగొండ, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:**
ఐటీసీ, ప్రథమ్ ఎడ్యుకేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు ప్రథమ్ జిల్లా కో ఆరినడనేటర్ వెంకట్రామ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీసీ పరివాహక ప్రాంతమైన బూర్గంపాడులో ఎలక్ట్రిషియన్, భద్రాచలంలో బ్యూటీషియన్ శిక్షనా కేంద్రాలున్నాయన్నారు. 18 నుంచి 32 సంవత్సరాల వయస్సు ఉన్న అన్ని వర్గాల యువతీ యువకులు అర్హులన్నారు. ఆసకినత ఉన్న వారు 9177641543 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## డ్రైనేజీ నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి



**చంద్రుగొండ, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన చంద్రుగొండ లో సీసీ డ్రైనేజీలు నిర్మించాలని ప్రజలు ఎమ్మెల్యేను కోరారు. బుధవారం మండల కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యేను కలిసిన వినతి పత్రాన్ని అందించారు. చంద్రుగొండ గ్రామం పుట్టి వందేళ్లు పైన అవుతుందని, మురికీనీరు వెళ్లేందుకు కాలువలు లేకపోవడంతో తామంతా ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే తమ కాలనీల్లో సీసీ డ్రైనేజీలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రుక్మిణి, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, రాములు, చిన్నప్ప, శ్రీకాంత్, వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి, సృజనాత్మకతను వెలికితీసేందుకు...

### - సైన్స్‌ఫెయిర్‌లో ఎంతో దోహదపడతాయి



**జూలూరుపాడు, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:**
విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి, సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్ ఫెయిర్‌లు దోహదపడతాయని ఎంపీడీవో కరుణాకర్‌రెడ్డి, సీఐ ఇంద్రసేనారెడ్డిలు అన్నారు. బుధవారం స్థానిక సాయి ఎక్సలెంట్ పాఠశాలలో సహకార సంఘం చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి ప్రారంభించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో వారు పాలొనగని మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదవడంతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. రాబోయే తరానికి ఇంజనీర్లు సైంటిస్టులు, డాక్టర్లుగా వివిధ రంగాల్లో ప్రతిభను చాటుకోవాలని అన్నారు. విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల హెచ్ఎం లక్ష్మీనరసింహా, రమేష్, పూర్ణచందర్‌రావు, హుస్సేన్, కృష్ణప్రసాద్‌లు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరీ పరీక్షలు ప్రారంభం



**చంద్రుగొండ, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:**
చంద్రుగొండ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. బుధవారం చంద్రుగొండ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షల్లో అన్నపురెడ్డిపల్లి మండలం కేజీబీవీ పాఠశాల, సాంఘిక సంక్షేమ కళాశాల, గిరిజన సంక్షేమ కళాశాల, చంద్రుగొండ కేజీబీవీ కళాశాల, ఎస్‌కేఎం జూనియన్ కాలేజీలకు చెందిన సుమారు 201 మంది విద్యార్థులు ఈ మొదటి సంవత్సరం పరీక్షల్లో హాజరుకావాల్సిందిగా 189 మంది విద్యార్థులు హాజరయ్యారు. 12 మంది గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను తహసీల్దార్ గుర్రం జగదీశ్వరరావు, ఎంపీడీవో బి.అశోక్ సందర్శించారు. పరీక్షా కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సబ్ ఇన్‌స్పెక్టర్ మాచినేని రవి, తన పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. పరీక్షల చీఫ్ సూపర్‌వైజర్ శ్రీనివాసరావు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ కవిత పాల్గొన్నారు.

## ప్రతిభలో సైన్స్‌ఫేర్



**చంద్రుగొండ, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:**
మండల కేంద్రం చంద్రుగొండలోని ప్రతిభ విద్యాలయంలో బుధవారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు రూఉపొందించిన మోడల్స్ ఆలోచింపజేశారు. విద్యాలయం కరస్పాండెంట్ ఎండీ ఖాజాహుస్సేన్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పర్వీన్, షబానా, తాతారావులు పాల్గొన్నారు.

## నేడు దమ్మపేటలో ఎన్నికల సన్నాహక సమావేశం



**చంద్రుగొండ, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:**
పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని నేడు దమ్మపేటలో నియోజకవర్గ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు. చంద్రుగొండలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను ఇప్పటికే రెండు హామీలు జరుగుతున్నాయన్నారు. మరో రెండు పథకాలను ప్రారంభించిన పథకాన్ని ఆయన ప్రాస్తవించారు. కాంగ్రెస్ మాట ఇస్తే మడమ తిప్పకుండా అమలు చేస్తుందన్నారు. హామీలను అమలు చేస్తూ ప్రజాపాలన సాగిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డికి నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భోజ్యా నాయక్, సారేల్లి శేఖర్, దారం గోవిందరెడ్డి, ఉప్పతల ఏడుకొండలు, సురేష్, ఇంజం అప్పారావు, కేశబోయిన నరసింహారావు, సైదా, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## రెజ్లింగ్ కోచ్‌గా శిక్షణ పూర్తి చేసుకున్న వెంకటప్రసాద్

### - అభినందించిన డీవైఎస్‌వో పరంధామరెడ్డి



**కొత్తగూడెం స్పోర్ట్స్, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:**
స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫన స్పోర్ట్స్ పటియాలాలో రెజ్లింగ్ కోచ్‌గా శిక్షణ పూర్తి చేసుకున్న రెజ్లింగ్ జాతీయ క్రీడాకారులు ఏ.వెంకటప్రసాద్‌ను జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీహుస్సేన్ ఆధ్వర్యంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ డీవైఎస్‌వో పరంధామరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. రెజ్లింగ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న వెంకటప్రసాద్‌ను జిల్లా స్పోర్ట్స్ అథారిటీ డీవైఎస్‌వో పరంధామరెడ్డి అభినందించారు. కొత్తగూడెంలో రెజ్లింగ్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసేందుకు చొరవ తీసుకొని సహకరించాలని కాశీహుస్సేన్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉదయ్, కాశీహుస్సేన్, తిరుమలరావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాలలో ఘనంగా సైన్స్ ఎక్స్పో



**చుంచుపల్లి, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:**
నేషనల్ సైన్స్ డే సందర్భంగా మండలంలోని విద్యానగర్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో ఘనంగా సైన్స్ ఎక్స్పో కార్యక్రమం



బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ప్రవీణ్ ఏహెచ్‌టీయూ ఎస్సై శ్రీనివాస్, ట్రాపిక్ ఎస్సై నరేష్, చుంచుపల్లి ఎస్సై ప్రవీణ్, షీటీం ఎస్సై రమాదేవి, ఏజీఎం జయప్రకాష్‌లు పాల్గొన్నారు. విద్యార్థుల ఎగ్జిబిట్స్‌ను పరిశీలించి అభినందించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వీరన్న, డీన్ కవిత జ్యోతి, ప్రైమరీ ఇంచార్జి శైలజ పాల్గొన్నారు.

## అబ్బుర పరిచిన వైజ్ఞానిక ప్రదర్శన
### - సైన్స్ వేడుకలలో యువ సైంటిస్టులు




అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త)
జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ - తొలిఅడుగు ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన చూపరులను అబ్బుర పరిచింది. జిల్లా వ్యాప్తంగా 80 పాఠశాలలకు చెందిన 300మంది విద్యార్థులు వారి ప్రతిభతో హెల్త్, అగ్రికల్చర్, లైఫ్ స్టైల్, ఎన్విరాన్‌మెంట్ విభాగాలలో పలు రకాల పరికరాలనుప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా విద్యాశాఖాధికారి



వెంకటేశ్వరాచారి, ప్రముఖ సైంటిస్ట్ విజయబాబు (నాగుపల్లి) లు హాజరై విద్యార్థులు తయారుచేసిన పరికరాలను పరిశీలించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా సమాజానికి హాని కలగని ఉపకరణాలను అందించాలని, సైన్స్‌కు ఆకాశమే హద్దని అన్నారు. ప్రముఖ సైంటిస్ట్ విజయబాబు మాట్లాడుతూ విద్యార్థి స్థాయి నుండి ప్రోత్సాహంలేక, నైపుణ్యమున్నా అవకాశమందకఎంతో మేధాశక్తిని వృధా చేసుకుంటున్నామని, ఇటువంటి వైజ్ఞానిక ప్రదర్శనలు పాఠశాల స్థాయిలో నిర్వహించటంవలన విద్యార్థులలో సైన్స్ పట్ల అభిరుచిని పెంపొందించి విన్నూత్న ఆవిష్కరణలకు నాంది పలికే అవకాశముంటుందన్నారు. పలు అంశాలలో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు శాసన సభ్యులుజారే ఆదినారాయణ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి చలపతిరాజు, తహశీల్దార్‌జగదీశ్వరప్రసాద్, మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ, తొలిఅడుగు ఫౌండేషన్ చైర్మన్ రాము, ప్రొఫెసర్లువిజయబాబు, అచ్చయ్య, శ్రీనివాస్, నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి నుంచి వినియోగదారులకు జీరోబిల్ అందిస్తాం: ఎస్ఈ రమేష్

కొత్తగూడెం, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:
జిల్లాలోని విద్యుత్ వినియోగదారులకు తెల్ల రేషన్ కార్డు ఉండి అర్హులైన వారికి మార్చి ఒకటో తేదీ నుంచి గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లు ఉచిత విద్యుత్‌కు జీరోబిల్ అందిస్తామని జిల్లా ఎస్ఈ రమేష్ తెలిపారు. ఈ పథకం పొందడానికి అర్హులైన వారు ప్రజాపాలనలో ధరఖాస్తు చేసుకోకుండా ఉంటే లేదా ప్రజా పాలన ధరఖాస్తులో ఏమైనా వివరాలు సరైనవి లేక లబ్దిపొందక పోయినా తమ పరిధిలోని ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో విద్యుత్ కనెక్షన్ నంబర్, తెల్ల రేషన్ కార్డుతో అనుసంధానమైన ఆధార్ కార్డుతో కలిపి ధరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఒకవేళ మీ ధరఖాస్తు పెండింగ్‌లో ఉంటే ధరఖాస్తు పరిశీలన అయ్యేంత వరకు విద్యుత్ సిబ్బంది బిల్ వసూలుపై చర్యలు తీసుకోరని అన్నారు.

## త్రీటౌన్ సీఐ మురళి బదిలీ

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:
జిల్లాలో పనిచేస్తున్న సీఐలను బదిలీ చేస్తూ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎం.రమేష్ ఐపీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా కొత్తగూడెం వన్‌టౌన్ సీఐగా పనిచేస్తున్న మురళిని ఖమ్మం సీఎస్‌బీ వన్‌టౌన్‌కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఏడూళ్లబయ్యారం నుంచి కే.శివప్రసాద్‌ను త్రీటౌన్‌కు బదిలీపై నియమించారు. భద్రాచలం సీఐ రాయల వెంకటేశ్వర్లును చుంచుపల్లి సీఐగా బదిలీ చేశారు. చుంచుపల్లి సీఐగా ఉన్న పెద్దన్నకుమార్‌ను మల్టీజోన్ వన్‌కు రిపోర్టు చేయాలని ఆదేశించారు. అశ్వారావుపేట సీఐ కరుణాకర్‌ను ఏడూళ్ల బయ్యారంకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో అశ్వారావుపేటకు ఖమ్మం సీఎస్‌బీ 1 నుంచి కే.జితేందర్‌ను నియమించారు.

## అదనపు తరగతి గదుల నిర్మాణం



లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:
హైదరాబాద్‌కు చెందిన సమారిటర్స్ ఫర్ ది నేషన్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో బూర్గంపాడులో ఉన్న బాలుర ఆశ్రమ పాఠశాలలో రూ.2.10 లక్షల వ్యయంతో అదనపు తరగతి గదిని నిర్మించారు. భద్రాచలం ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ, సంస్థ ఫౌండర్ రాంకుమార్‌ల చేతుల మీదుగా ప్రారంభించారు. హెచ్ఎం దేవసింగ్, సభ్యులు డాక్టర్ కపిల్, ఉపాధ్యాయులు నాగులు, బాలు, బాబురావు, రూప్లా, హరిలాల్, సీతారాం, మేస్త్రీ మురళి పాల్గొన్నారు.




## శ్రీచైతన్య పాఠశాలలో సైన్స్‌ఫెయిర్



పాల్వంచ, ఫిబ్రవరి 28- ప్రభాతవార్త:
పాల్వంచ కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో బుధవారం సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించారు. విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టులను వర్కింగ్ మోడల్స్‌లను ప్రదర్శనగా ఉంచారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ మాట్లాడుతూ... సైన్స్ ప్రాముఖ్యతను నిత్య జీవితంలో సైన్స్ ఉపయోగాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, డీన్ నాగేశ్వరరావు, సీ ఇంచార్జి నాగబాబు, ప్రైమరీ ఇంచార్జి వర్ధిని, పీపీటీ ఇంచార్జి శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ భవన నిర్మాణానికి సహకరించండి



చంద్రుగొండ, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:
గ్రంథాలయ భవన నిర్మాణానికి సహకరించాల్సిందిగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు గ్రంథాలయ సాధన కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందించారు. గ్రంథాలయం లేకపోవడంతో స్థానిక నిరుద్యోగ యువతీ యువకులు ఇబ్బందులు పడుతున్నారని, ఎమ్మెల్యేకు వివరించారు. ప్రధాన సెంటర్‌లో నిరుపయోగంగా ఉన్న పీహెచ్‌సీ స్థలాన్ని గ్రంథాలయ భవన నిర్మాణానికి కేటాయించే విధంగా ప్రభుత్వ చర్యలు తీసుకునే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో రాయిరాజా, ఎండీ ఖాజాహుస్సేన్, చావలమడుగు వెంకటేశ్వర్లు, తాతారావు, సంకా శంకర్‌లు పాల్గొన్నారు.

## వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి




కొత్తగూడెం, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:
వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. టైలర్స్ డే సందర్భంగా ఎంజీ రోడ్‌లో ఏర్పాటు చేసిన ఉత్సవంలో పాల్గొని టైలర్లకు శుభాకాంక్షలు తెలిపారు. కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. వస్త్ర వ్యాపారంలో కార్పోరేట్ సంస్థలు అడుగు పెట్టటంతో టైలర్లకు ఉపాధి కరువవుతోందని, రెడీమేడ్ దుస్తులు ప్రవేశంలో మరింత ఇబ్బందులు పడుతున్నారని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా టైలర్లు ఆధునికతవైపు అడుగులు వేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టైలర్లను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అబీద్, రహీం, రాంబాబు, ఇమ్రాన్, శంకర్, షఫీ, నాగరాజు, సుదర్శన్, మల్లేషం, గోనె సురేష్, గుత్తుల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ విద్యాసంస్థలలో అలరించిన విద్యార్థుల సైన్స్ ఆవిష్కరణలు

సారపాక, ప్రభాతవార్త:
సారపాకలో గల బ్రిలియంట్ విద్యాసంస్థల నందు జాతీయ సైన్స్‌డేను ఘనంగా నిర్వహించారు. రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టిన సివి రామన్ పరిశోధన ఫలితాన్ని ధ్రువీకరించిన రోజు కనుక ఫిబ్రవరి 28న ప్రతి సంవత్సరం జాతీయ సైన్స్‌డేగా జరుపుకుంటున్నామని బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎన్ఆర్ విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ఏర్పాటు చేసిన సైన్స్ నమూనా కార్యక్రమాన్ని బిఎన్ఆర్ రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్ట్స్‌ను ఉపాధ్యాయులు, అధ్యాపక బృందంతో కలిసి వీక్షించి విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకుని, వారిని అభినందించారు.



అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ ఆధునిక జీవితంలో సైన్సు లేని జీవితాన్ని ఊహించలేమని, ఈ ప్రపంచాన్ని శాసిస్తుంది, నడిపించేది సైన్స్ అని అన్నారు. సివిరామన్ మనదేశంలోనే చదువుకొని సైన్స్‌లో తలమానికమైన పరశోధనలు చేసి దేశ భక్తి సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మేధావి నోబెల్ గ్రహీత, నేటీ పోటీ ప్రపంచంలో సైన్స్ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. కనుక విద్యార్థుల్లో సృజనాత్మకత ఎంతో ముఖ్యమని, దీనివల్లే దేశంలో నూతన ఆవిష్కరణలకు చేసే అవకాశం ఉంటుందని, కనుక సైన్స్ విద్యార్థి ఎప్పుడూ జిజ్ఞాసను కలిగి ఉండాలని, తమ సామర్థ్యాలతో మున్ముందు కొత్త కొత్త ఆవిష్కరణలతో గొప్ప గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగి భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థితిలో చేరి శాస్త్ర సాంకేతిక రంగంలో కూడా దేశాన్ని ఎప్పుడూ అత్యున్నత స్థానంలో ఉంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బిఎన్ఆర్, ప్రధానోపాధ్యాయులు స్వర్ణ కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటి కాలువ మూసివేతపై కలెక్టర్‌కు ఫిర్యాదు

రాజాపేట, ,ప్రభాతవార్త :
రాజాపేట మండలం పారెపల్లి గ్రామస్తుల తరపున జిల్లా కలెక్టర్‌కు లికిత పూర్వకంగా ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. పారుపల్లి గ్రామ వాసులమైన తాము గ్రామంలోని ఒక సమస్యను దృష్టికి తీసుకురావాలని ఫిర్యాదు చేస్తున్నట్టు చెప్పారు. ఇటీవల తమ గ్రామంలో కొందరు వ్యక్తులు చెట్లను నరికి నీటి కాలువను మూసివేసిన సంఘటన జరిగిందని, ఈ చర్యలు పర్యావరణానికి హానీ కలిగించడమే కాకుండా ఆ ప్రాంతం యొక్క నీటి సరఫరా, పర్యావరణ వ్యవస్థకు అంతరాయం కలిగిస్తాయని వివరించారు. పరిస్థితిని అంచనా వేయడానికి, మరింత నష్టం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవడానికి తమ గ్రామానికి తక్షణ తనిఖీ కోసం ఒక అధికారిని పంపవలసిందిగా కోరుతున్నట్లు చెప్పారు.

# పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన ఎస్పీ రోహిత్‌రాజు





కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 28 – ప్రభాతవార్త:

ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కావడంతో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు పరీక్షా కేంద్రాలను సందర్శించారు. రామవరంలోని ఎస్ఆర్ జూనియర్ కాలేజీ పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులతో మాట్లాడారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎక్కువ మంది గుమికూడవద్దని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. అధికారులు ఎవరైనా సరే పూర్తిగా తనిఖీ చేశాకే కేంద్రం లోపలికి అనుమతించాలని, అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి సూచించారు.

# 'సొసైటీ'లకు భారంగా మారిన 'గేదెల' రుణాలు

**-సబ్సిడీలు మంజూర్ కాని వైనం**

**-రైతులకు పెరిగిన అప్పుల భారం**

**-అప్పులు చెల్లించలేక రైతుల ఆందోళనలు**

**-గేదెల రుణాలలో కొందరు బినామీల చేతివాటం**

**-సొసైటీ నోటీసులతో తల్లడిల్లుతున్న రైతాంగం**



నేలకొండపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:

రైతులు ప్రయోజనం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన గేదెల రుణాల పథకం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు పెనుభారంగా మారింది. అప్పటి ప్రభుత్వం సదుద్దేశ్యంలో అమలు చేసిన 'గేదెల' రుణాల పథకం రైతులు ఆర్థిక భారంను పెంచింది. ప్రభుత్వ ద్వారా అందాల్సిన సబ్సిడీలు కొన్ని సొసైటీలలోని రైతులకు అందడం, మరి కొన్ని సొసైటీలలోని రైతులకు అందక పోవడంతో అప్పుల వడ్డీ రుణభారం క్రమంగా అధికంగా పెరిగి పోవడంతో రైతాంగం తీవ్ర ఆందోళనలను వ్యక్తం చేస్తోంది. 2023 నాటికి గత పాలక ప్రభుత్వం రూ.లక్ష రుణమాఫీ చేయక పోవడం, వ్యవసాయ రుణాలు మాఫీ కాకపోవడం, ప్రస్తుత యసంగి సీజన్ బాగా లేకపోవడం, పంట పొలాలకు సాగునీరు లేక రైతులు తీవ్ర ఆవేదనలకు గురౌతున్నారు. ఇటువంటి పరిస్థితులలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల గేదెల రుణాలకు తోడు, ఇతర రుణాలను కూడా చెల్లించాలని నోటీసులు అందచేస్తుండటంతో రైతాంగం తల్లడిల్లిపోతోంది. గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2017–18 సంవత్సరం కు నాబార్డు ద్వారా రైతులకు ప్రయోజనం కల్గించేందుకు గేదెల రుణాల పథకం ప్రారంభించారు. తొలుత రూ.60వేలు వ్యయంతో ఒక గేదె రుణంగా ప్రకటించి, ఆతర్వాత మరోక గేదెను 50 శాతం సబ్సిడీగా ప్రకటించడంతో గ్రామీణ ప్రాంత రైతులు ఈ పథకం పై ఆసక్తిని పెంచుకున్నారు. రెండు గేదెలను యూనిట్‌గా చేసి రూ.1లక్షా 20వేలుతో రైతులకు రుణంగా జిల్లా కే ంద్ర సహకార బ్యాంక్ సౌజన్యంతో మండల స్థాయి డిసిసిబి బ్రాంచ్‌ల పర్యవేక్షణలో సొసైటీల ద్వారా గేదెల రుణాలను మంజూర్ చేసారు. నేలకొండపల్లి డిసిసిబి బ్రాంచ్ పరిధిలో 8 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు ఉన్నాయి. వాటిలో నేలకొండపల్లి, రాజారామ్‌పేట, పైనంపల్లి, రామచంద్రాపురం, బోదులబండ, మండ్రాజుపల్లి, చెన్నారం, రాజేశ్వరపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలోని రైతులకు గేదెల యూనిట్ పథకంను రుణాలుగా అందచేసారు. నేలకొండపల్లి పిఏసిఎస్ పరిధిలోని 351 మందికి గాను రూ.2కోట్ల 10లక్షల 60వేలు రుణాలుగా అందచేసారు. వీరిలో 82 మంది రైతులకు రూ.24 లక్షల 60వేలు సబ్సిడీ అందింది. కాగా, 50 మంది మాత్రమే గేదెల రుణాలు చెల్లించారు. మిగిలిన 307 మంది రైతులు రుణాల బకాయిలను నేటి వరకు చెల్లించలేదు. ఇందులో ఎక్కువ మంది బ్యాంక్ 'డీఫాల్టర్స్' అధికంగా ఉండటం విశేషం. అంతేకాక, ఇదే సంఘం పరిధి లోని కొన్ని గ్రామాలలలో కొందరు చేతివాటం చూపి గేదెల రుణాలను బినామీలుగా పొందినట్లు ఆరోపణలు వినిపిస్తోన్నాయి. అలాగే, రాజారామ్‌పేట పిఏసిఎస్ పరిధిలో 140 మంది రైతులకు గెదెల యూనిట్ రుణాలుగా రూ.1కోటి 10లక్షలు మంజూరైనాయి. వీటిలో 108 మంది రైతులకు గాను రూ.81 లక్షల రుణాలు వసూళ్ళు అయ్యాయి. కాగా, 40మందికి గాను రూ.29 లక్షల రుణాలు వసూళ్ళు కావలసి ఉంది. పైనంపల్లి పిఏసిఎస్ పరిధిలో 34మంది రైతులకు గేదెల రుణాలు ఇవ్వగా, గేదెల రుణాలు అన్నీ వసూళ్ళు అయ్యాయి. రామచంద్రాపురం పిఏసిఎస్ పరిధిలో 78 మంది రైతులకు గేదెల రుణాలు ఇవ్వగా, అందులో 60మంది చెల్లించగా, 18 మంది రుణాలు చెల్లించాల్సి ఉంది. అలాగే, బోదులబండ పిఏసిఎస్ పరిధిలో 60మందికి గాను రూ.72లక్షలు రుణాలుగా అందచేసారు. వీరిలో 43మందికి గాను రూ.60లక్షలు రుణాలు వసూళ్ళు అయ్యాయి. మరొక 17మందికి గాను రూ.10లక్షల 56వేలు రుణాలు బకాయిలు వసూళ్ళు కావలసి ఉంది. అయితే, వీరిలో ముగ్గురు మృతి చెందడం గమనార్హం. మండ్రాజుపల్లి పిఏసిఎస్ పరిధిలో 59 మందికి గేదెల రుణాలు మంజూర్ కాగా, ఆయా రుణాల బకాయిలు వసూళ్ళు అయ్యాయి. కానీ, గేదెల లబ్ధిదారులకు సబ్సిడీ మంజూర్ కాలేదు. అలాగే, చెన్నారం పిఏసిఎస్ పరిధిలో 77మందికి గేదెల రుణాలు మంజూర్ కాగా, అందులో 47 మంది రుణాలు చెల్లింపులు చేసారు. ఇంకా, 30మంది నుంచి రుణాల బకాయిలు వసూళ్ళు కావలసి ఉంది. ఈ సొసైటీ పరిధిలో కేవలం కొంత మందికి మత్రమే సబ్సిడీలు మంజూరైనట్లు తెల్సింది. రాజేశ్వరపురం పిఏసిఎస్ పరిధిలో 60మందికి గేదెల రుణాలు మంజూర్ కాగా, 55మంది రుణాలు చెల్లించారు. మరోక అయిదుగురు రుణాలు చెల్లించాల్సి ఉంది. ఈ సొసైటీ పరిధిలో కూడా కొంత మందికి సబ్సిడీలు అందలేదు. ఈ గేదెల రుణాలు పొందిన వారిలో ఎక్కువ బాగం చిన్న,సన్నకారు రైతులే ఉండటం గమనార్హం. అయితే, రైతులకు రుణంగా ఇచ్చిన హర్యానా గేదెలు నాణ్యమైనవి కాకపోవడం వలన కొన్ని అనారోగ్యంకు గురై మృతి చెందాయని రైతులు చెబుతున్నారు. మృతి చెందిన గేదెల ఇన్స్‌రెన్స్ రాకపోవడం, రైతులకు వడ్డీలు ఇబ్బడి ముబ్బడిగా పెరిపోవడంతో రైతుల తలకు మించిన అప్పుల భారంగా మారిపోయిందని రైతాంగం వేదన చెందుతోంది.



## ఆనాటి పంతులమ్మ... నేటి ప్రథమ మహిళ

**- సైన్స్‌డే సందర్భంగా విద్యార్థులతో మమేకమైన చైర్‌పర్సన్ సీతాలక్ష్మి**

కొత్తగూడెం, ఫిబ్రవరి 28 – ప్రభాతవార్త:

న్నేషనల్ సైన్స్‌డే సందర్భంగా మేదరబస్తీలోని కొత్తగూడెం మోడల్ స్కూల్ సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, కౌన్సిలర్లు సత్యభామ, అజ్మీరా సుజాత పాల్గొని పిల్లలను ఎంతగానో ప్రోత్సహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ఏర్పాటు చేసిన సైన్స్ నమూనా కార్యక్రమాన్ని విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులను ఉపాధ్యాయులు, అధ్యాపక బృందంతో కలిసి వీక్షించి విద్యార్థులను అభినందించారు. పిల్లలు వారి యొక్క ప్రదర్శనలను చైర్‌పర్సన్‌కు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రామన్ ఎఫెక్ట్‌ని కనిపెట్టిన సీవీ రామన్ పరిశోధన ఫలితాన్ని ధృవీకరించిన రోజు కనుక ఫిబ్రవరి 28న ప్రతీ సంవత్సరం జాతీయ సైన్స్‌డేను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆధునిక జీవితంలో సైన్స్ లేని జీవితాన్ని ఊహించలేమని, ఈ ప్రపంచాన్ని శాసిస్తుంది, నడిపించేది సైన్స్ మాత్రమేనని అన్నారు.

## మహిళ హత్యకేసులో నిందితులకు శిక్షపడే విధంగా కృషి చేసిన వారిని సన్మానించిన ఎస్పీ రోహిత్‌రాజు







కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 28 – ప్రభాతవార్త:

మహిళను హత్య చేసిన కేసులో ఇదనదరు ముద్దాయిలకు జీవ తఖైదును విధిస్తూ కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు చెప్పారు. గుంటూరు జిల్లా పిడుగురాళ్లకు చెందిన కల్యాణి అనే మహిళను 2019లో జనవరి 6వ తేదీన హత్యకు గురైనట్లుగా గుర్తించిన చుంచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా దిప్టిబొమ్మలు విక్ర యించడానికి చుంచు పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీకి వచ్చిన పెంద్రాల ఐలయ్య, అతని తండ్రి కోటయ్యలు కలిసి కల్యాణిని హత్య చేసి ఇ ం ం ట ా ం ం ం పారిపోయినట్లుగా నిర్ధారణ అయింది. ఈ మేరకు అన్ని సాక్ష్యాధారాలతో కోర్టులో పోలీసులు చార్జీషీట్ దాఖలు చేశారు. కోర్టులో విచారణ సందర్భంగా జడ్జి ప్రాసిక్యూషన్ తరపున 17 మంది సాక్షులను విచారించి నిందితులపై నేరం రుజువు కావడంతో ఇద్దరికీ జీవితఖైదును విధించారు. మహిళను హత్య చేసిన నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన పీపీ మీరా ఫిర్దోస్, కోర్టు లైజన్ ఆఫీసర్ వీరబాబు, హెచ్‌సీ లచ్చు, కానిస్టేబుల్ రామకృష్ణలను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. అదే విధంగా కేసు పురోగతిని తుది వరకు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సాక్షులను ధైర్యంగా కోర్టులో హాజరయ్యేలా వ్యవహరించిన కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, చుంచుపల్లి ఎస్సై ప్రవీణ్‌లను కూడా ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

# ఆదాయ వనరులను పెంపొందించే దిశగా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలి

**-నగర మేయర్ పూనుకొల్లు నీరజ**





**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
కార్పొరేషన్ ఆదాయ వనరులను పెంపొందించే దిశగా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టి కార్పొరేషన్ ప్రత్యేక మార్పులు తీసుకురావాలని నగర మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, నగర మేయర్ అధ్యక్షతన బుధవారం జరిగిన బడ్జెట్ సమావేశంలో 2023-24 సవరణ 220 కోట్లు, 2024-25 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్ రూ.187.86 కోట్లతో రూపొందించిన అంచనాలు ఆమోదించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ.. రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఇంకా నిధులను సమకూర్చుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు. శానిటరీ వర్కర్లు మంచిగా పనిచేసి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం వల్ల ప్రజలకు మంచి వాతావరణం అందించినట్లయితే పాలక వర్గానికి మంచి పేరు వస్తుందని, వారి సేవలను గుర్తించి ప్రభుత్వం వారికి కనీస వేతనం పెంచడం జరిగిందని, ప్రతి నెలా వేతనాలు ఇచ్చేందుకు కార్పొరేషన్ నిధులను నుండి మొదటగా వేతనాల చెల్లింపులు చేసేందుకు ప్రాధన్యత ఇవ్వడం జరిగిందన్నారు. బడ్జెట్ కేటాయింపులో 10 శాతం తప్పనిసరిగా గ్రీనరీ కొరకు వినియోగించాలని, గృహ, వాణిజ్య సముదాయాలన్నింటిని గుర్తించి పన్నుల వసూళ్ళను పకడ్బందీగా నిర్వహించి ఆదాయ వనరులను పెంపొందించుకోవాలని, భవన నిర్మాణాలకకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలని, నగర ప్రజల అవరాలకనుగుణంగా పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. 2023-24కు సంబంధించి మున్సిపల్ సాధారణ నిధుల నుండి సవరించిన 78.68 కోట్లకు ఆమోదం తెలిపారు. 2024-25కు సంబంధించి మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ.80.67 కోట్లు బడ్జెట్‌ను ఆమోదించడం జరిగింది. శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ మాట్లాడుతూ.. బడ్జెట్ అంచనాలకు అనుగుణంగా పనులు చేపట్టి పూర్తి చేయాలన్నారు. గ్రీనరీకి కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో వినియోగించలన్నారు. మున్సిపల్ ఆదాయంకు సంబంధించి పూర్తి స్థాయిలో అద్దెలను వసూలు చేసి ఆదాయం పెంపొందించుకోవాలన్నారు. కార్పొరేటర్లు నగరంలో తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, నగరంఓల పారిశుధ్య వ్యవస్థను మరింత మెరుగుపర్చి పట్టణాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దాలన్నారు. సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.






## రేపటి తరం భవిష్యత్ మీ చేతుల్లోనే

**కాలాన్ని ఒడిసిపట్టి మనదైన లక్ష్యాలను చేదించటమే విజయం**

**వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ**

**ఖమ్మం,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త ః**
ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ వార్డెన్‌లు 2రోజుల సదస్సులో వ్యక్తిత్వ వికాస నిపుణుడు అట్లూరి వెంకటరమణ పాల్గొని ప్రసంగించారు. రేపటి జాతిని నిలబెట్ట నిర్మాతలను తయారు చేయాల్సిన గురుతర బాధ్యత వార్డెన్ల మీదే ఉందని అన్నారు. ఈ సందర్భంగా వివిధ సామాజిక పరిస్దితుల మధ్య నుండి తమ జీవితాలను తీర్చిదిద్దుకోవటానికి వచ్చిన విద్యార్ధులను ఉన్నత స్దాయిలో నిలబెట్టటానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. అనంతరం ఎంతో కష్టపడి ఉద్యోగాలు సాధించిన మీ నేపథ్చమే విద్యార్థులకు విలువైన పాఠమని... మీ కన్నా గొప్ప మార్గదర్శకులు ఎవ్వరూ ఉండరని, కర్తవ్య బోధ చేశారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త ఆనంద్‌కుమార్, వార్డెన్‌లు, సంఘ బాద్యుడు రుక్మారావు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగర పాలక సంస్థలో విజిలెన్స్ దాడుల కలకలం



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఖమ్మం నగరపాలక సంస్థలో విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపడుతున్నారు. ఒకవైపు బడ్జెట్ సమావేశాలు జరుగుతుంటే మరోవైపు విజిలెన్స్ తనిఖీలు జరుగుతుండటంతో అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. నగరపాలక సంస్థ చేపట్టిన సివిల్ పనులతో సహా పబ్లిక్ హెల్త్, పంచాయతీ రాజ్, ఆర్టీసీ కొత్త బస్టాండ్, గోళ్లపాడు ఛాన్‌ల పనుల పునరుద్ధరణ వంటి వాటికి సంబంధించి డాక్యుమెంట్లు సేకరిస్తున్నట్లు వరంగల్ రేంజ్ విజిలెన్స్ అడిషనల్ ఎస్పీ బాలకోటి తెలిపారు. గత ప్రభుత్వం హాయాంలో బాలకోటి తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో మూడేళ్లుగా జరిగిన పనుల జాబితా సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని తెలిపారు. మూడు బృందులుగా విడిపోయిన తమ సిబ్బంది నగరపాలక సంస్థ కార్యాలయం ఇంజనీరింగ్ విభాగంలో ఉన్న ప్రధాన సెక్షన్‌లలో రికార్డులను విస్తృతంగా సేకరిస్తున్నట్లు తెలిపారు.

## అడిషనల్ డిసిపి గా బాధ్యతలు స్వీకరించిన పివి గణేష్

**క్రైమ్ ఖమ్మం ప్రభాతవార్త, ఫిబ్రవరి 28:**



ఖమ్మం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో బుధవారం అడిషనల్ డిసిపి గా బాధ్యతలు స్వీకరించిన పివి గణేష్ పదవీబాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు సిసిఆర్‌బి ఎసిపి గా విధులు నిర్వహించిన ఆయనకు ఉద్యోగోన్నతి లభించడంతో ఖమ్మం పోలీస్ శిక్షణా కేంద్రానికి బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు.

# ప్రజాస్వామిక శక్తులు ఐక్యం కావాలి

**- ఫాసిస్టు దుర్మార్గుల్ని ఓడించాలి**
**- తుంగలో తొక్కిన వాగ్దానాలు**
**- నమ్మకద్రోహి నరేంద్రమోదీ**
**- జిల్లా సిపిఐయంఎల్ కమిటి**



**రఘునాథపాలెం ప్రభాతవార్త, ఫిబ్రవరి 28:**
కేంద్రంలోని పదేళ్ల నరేంద్రమోదీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం ప్రజలను నమ్మకద్రోహ చేయడంతో పాటు ఇచ్చిన వాగ్దానాలు సైతం తుంగలో తొక్కి మోసగించారని జిల్లా సిపిఐయంఎల్ మాస్‌లైన్ యూనిట్ వివర్శించింది జిల్లా కమిటి ఆదేశాల మేరకు మార్చి 3,4,5 తేదీల్లో ఖమ్మంలో నిర్వహించ తలపెట్టిన జాతీయ మహాసభల విజయాన్ని కోరుతూ బుధవారం ద్విచక్ర వాహన మోటం సైకిళ్ల ర్యాలీ నిర్వహించింది. రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామంలోని దివంగత రాయల సుభాష్‌చంద్రబోస్ భవనం వద్ద ర్యాలీని జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆవుల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి హయాంలో దేశం చాలా ప్రమాదకర పరిస్థితిలో ఉందని మనువాద, హిందుత్వ , కార్పోరేట్, ఫాసిస్టు మతతత్వ రాజ్య స్థాపనకు పూనుకుందని ధ్వజమెత్తారు. మోదీ నాయకత్వంలోని నడుస్తున్న ప్రభుత్వం పరిపాలన అంతా అస్తవ్యస్తంగా ఉందని అన్ని వర్గాల ప్రజలపై దాడులు కొనసాగిస్తు బిజెపి యేతర పార్టీలను అణచివేత దోరణికి పాల్పడుతుందన్నారు. బిజెపి, ఆరెస్సెస్ ఫాసిస్టు శక్తులను ఓడించడానికి ప్రజాస్వామిక శక్తులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. అందులోభాగంగానే మూడు విప్లవ పార్టీల పేరుతో మాస్‌లైన్ కొత్త పార్టీకి శ్రీకారం చుట్టామని మార్చి 3న సాయంత్రం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్‌లో పెద్దఎత్తున బహిరంగసభ, 4,5 తేదీల్లో భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే ప్రతినిధుల మహాసభకు పెద్దఎత్తున తరలిరావాలని పేర్కొన్నారు.

మండలంలోని చెరువుకొమ్ముతండ, గణేశ్వరం, చింతగుర్తి , రఘునాథపాలెం, కోయచలక, చిమ్మపుడి, కోటపాడు, పాపటపల్లి, బుడిదంపాడు, మంచుకొండ, ఈర్లపుడి, పంగిడి గ్రామాల్లో ర్యాలీ రాంక్యాతండాలో ముగిసింది. ఈ కార్యక్రమంలో

మాస్‌లైన్ కమిటి ప్రతినిధులు ఆవుల మంగతాయి, తుడుం ఝాన్సీ, మేకా రామనాథం, కూరాకుల నర్సయ్య, కుప్పాల రామారావు, ప్రేమ్‌సింగ్, మదార్ సాహెబ్, రామ్మూర్తి, సత్యం, వీరబాబు, కృష్ణ, విశ్వనాథం, రాము, శంకర్, బాలు, నాగేశ్వరరావు, లచ్చు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్‌ల సంఘంలో మార్పులు, చేర్పులు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఖమ్మం ఉమ్మడి జిల్లా కార్యవర్గంలో కొన్ని మార్పులు, చేర్పులు చేపట్టినట్లు బుధవారం ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ హాకీమ్, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.పంతులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మార్పులు, చేర్పుల్లో భాగంగా జిల్లా కోశాధికారిగా సయ్యద్ యాకూబ్ (పశుసంవర్ధక శాఖ ఖమ్మం)తో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించి కో కన్వీనర్లుగా కొంగ శేఖర్(అటవీశాఖ భద్రాచలం), మహమ్మద్ రఫీ యుద్దీన్(వ్యవసాయ శాఖ కొత్తగూడెం)లు ఎంపిక య్యారని తెలిపారు. రాష్ట్ర కమిటీకి పంపిన ప్రతిపా దనలు ఆమోదం తెలిపిన వెంటనే జిల్లా కార్యవర్గంలో ఈ మార్పులు, చేర్పులు చేపట్టినట్లు ఎండి.అబ్దుల్ హాకీమ్, టి.పంతులు తెలిపారు.




# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28:*

మణుగూరు మండల కేంద్రంలో బుధవారం ఇంటర్మీడియల్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనవి. మణుగూరులో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా తొలి రోజు మొదటి సంవత్సరం విద్యార్థులు 516 మంది ఉండగా 490 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 26 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 307 మంది విద్యార్థులకు గాను 295 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 12 మంది గైర్హాజరు అయ్యారు. కృష్ణవేణి జూనియర్ కళాశాలలో 209 మంది విద్యార్థులకు గాను 195 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 14 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు మణుగూరు తహసీల్దార్ వి. రాఘవరెడ్డి తెలిపారు. ఈ రెండు పరీక్ష కేంద్రాల వద్ద మండలంలోని



ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల విద్యార్థులతో పాటు ఒకేషనల్ కళాశాలల విద్యార్థులు పరీక్షలకు హాజరు అయ్యారు. ఈ పరీక్షలకు హాజరైన విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనల మేరకు ఒక్క నిమిషం ఆలస్యమైతే అనుమతి లేదని అధికారులు చెప్పడంతో విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు తరలి వచ్చారు. ఈ పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సిబ్బంది అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచారు. ఆయా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ నిర్వహించారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన ఎక్సైజ్ సీఐ సీఐ రాజిరెడ్డి


*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28 :*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రజా భవన్ నందు మణుగూరు ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులకు వీల్ చైర్స్‌పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28 :*




మణుగూరు మండల కేంద్రంలోని సాయిబాబా టెంపుల్ ఆవరణంలో డిస్టిక్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం దివ్యాంగులకు వీల్ చైర్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి హాజరై తన చేతల మీదుగా దివ్యాంగులకు వీల్ చైర్స్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిస్టిక్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్‌వారు దివ్యాంగులను, నిరుపేదలను అదుకోవడం అభినందనీయమని అన్నారు. అనంతరం డిస్టిక్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సభ్యులు బయ్యన బాబురావు మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో దివ్యాంగులకు వీల్ చైర్స్ అందజేయండం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సామాజిక కార్యకర్త, స్థానిక పూజారి వి.శేషగిరిశర్మ పాత్ర కీలకంగా ఉందని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సభ్యులు తుక్కాని శ్రీనివాసరెడ్డి, దోసపాటి నాగేశ్వరరావు, కట్ల నరేష్, సాయి ప్రసాద్, రాంబాబు, మాధవచారి, సంతోష్, పవన్ కుమార్ శర్మ, బండారి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనబకాయిలు చెల్లించాలంటు హాస్టల్ డైలీవేజ్ వర్కర్ల సమ్మె

*కరకగూడెం,ప్రభాతవార్త:*

గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని హాస్టల్స్‌లో పని చేస్తున్న వర్కర్లకు పెండింగ్‌లో ఉన్నవేతనాలు చెల్లించాలని కోరుతూ సీఐటీయు ఆధ్వర్యంలో నిరవదిక సమ్మెలో చిరుమళ్ల ఆశ్రమ పాఠశాలవద్ద సమ్మెలో పాల్నొన్నారు.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కొమరం కాంతారావు హాస్టల్స్‌లో పని చేస్తున్న వర్కర్లకు వేతనాలు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని వాటిని ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.




## మొక్కుబడిగా స్కూల్‌కు వస్తున్న టీచర్లపై చర్యలు తీసుకోవాలి.సిపిఎం

*కరకగూడెం,ప్రభాతవార్త:*



కరకగూడెం మండలంలోని పలు స్కూళ్లలో టీచర్లు మొక్కుబడిగా విధులు నిర్వహిస్తున్నారని మద్యాహ్నం 2.3 గంటలకే స్కూల్ మూసివేసి ఇంటికి వెళుతున్నారని అటువంటి ఉపాధ్యాయులకు ఏజెన్సీ అలవెన్స్‌లు,ఇతర అలవెన్స్‌లు నిలిపివేసి చర్యలు తీసుకోవాలని సీపిఎంపార్టీ మండల కార్యదర్శి కొమరం కాంతారావు డిమాండ్ చేశారు.మండలంలోని అనంతారం పరిధిలోని పలు స్కూళ్లను బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మద్యహ్నాం 3 గంటలకే కొన్ని స్కూళ్ల మూసివేసారని మండల స్థాయి అధికారులు పర్యవేక్షణ లేక పోవడంతో మూసివేస్తున్నారని ఇలా కొనసాగితే విద్యార్థులకు చదువు ఎలా వస్తుందని వారు ఆవేధన వ్యక్తం చేశారు.ఇప్పటికే తల్లిదండ్రుల్లో కొంత ఆందోళన నెలకొందని ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తే సక్రమంగా చదువు రాదనే అపోహ ఉందని,దాన్ని మార్చటం సాద్యమా అని ప్రశ్నించారు.ప్రభుత్వం విద్యారంగ సమస్యలపై స్పందించదు. ఈ మండలానికి ఎంఈవో ను నియమించరు. విద్యావ్యవస్థను మార్చేందుకు ఉన్నాతాధికారులు పాఠశాలలపై నిఘా ఏర్పర్చాలని ఆయన అన్నారు.

## ఇసుక అక్రమ రవాణా నివారణకు చెక్‌పోస్టు ఏర్పాటు

### తహసీల్దార్ సూర్య నారాయణ

*పినపాక, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



కలెక్టర్ ఆదేశాల మేరకు ఇసుక, మట్టి అక్రమ రవాణాను అరికట్టేందుకు మండల పరిధిలో రెండుచోట్ల ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని తహసీల్దార్ తోట సూర్యనారాయణ తెలిపారు. ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో అదేవిధంగా దుగినేపల్లి వద్ద మణుగూరు, ఏటూరు నాగారం ప్రధాన రహదారిపై రెవెన్యూ, పోలీసు శాఖ, పంచాయతీ రాజ్ శాఖ అధికారుల సమన్వయంతో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయగా బుధవారం ఆయా శాఖ అధికారులతో కలిసి తహసీల్దార్ తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ఇసుక, మట్టి అక్రమ రవాణాపై నిఘా పె డుతూ చెక్‌పోస్టులో 24 గంటల తనిఖీలతో పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక, మట్టి రవాణా చేసినట్లయితే మైనింగ్ వాల్టా చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి జరిమానాలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దిలీప్, మండల పంచాయతీ అధికారి కె.వెంకటేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది సురేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్సుడే వేడుకలు

*పినపాక, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*




మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో జాతీయ సైన్స డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులు సైన్సు డే సందర్భంగా అన్ని సబెక్టుల నుంచి వివిధ నమూనాలు తయారు చేసి ప్రదర్శించారు. లైఫ్ ప్రాసెసింగ్, స్వచ్ఛ భారత్, గ్లోబల్ వార్మింగ్, ఐఆర్ సెన్సార్ సెక్యూరిటీ అలారం, క్షేత్రగణితం, పలురకాల మోడల్స్‌ను ప్రదర్శించారు. ముందుగా సీవి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ బంగారు నరేంద్ర మాట్లాడుతూ ఫిబ్రవరి 28న దేశంలో జాతీయ సైన్సుడే వేడుకలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. దేశీయ సాంకేతికను ఉపయోగించి సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడంలో మన శాస్త్రవేత్తలు నిరంతరం అంఆదిస్తున్న సేవలను గుర్తు చేశారు. గడిచిన పది సంవత్సరాల కాలంలో సైంటిఫిక్ రంగాల్లో భారత దేశం గణనీయమైన అభివృద్ధి సాధించిందన్నారు. ప్రిన్సిపాల్ అంకం సురేష్ మాట్లాడుతూ రాబోయే కాలంలో సైన్సు టెక్నాలజీ మరింతగా అభివృద్ధి చెందుతుందని, విద్యార్థులు ఆ దిశగా తమ ఆలోచన విధానం అలవర్చుకోవాలని సూచించారు. అదేవిధంగా జానంపేట జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కారం విజయలక్ష్మి మాట్లాడుతూ యువత సీవి.రామన్ అందించిన సేవలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమంలో ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఎండి.ఖాదర్, కరస్పాండెంట్ ఎండి.యూసుఫ్ షరీఫ్, డైరెక్టర్సు ఎండి.యాకూబ్ షరీఫ్, ముక్కు నర్సారెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ సురేష్, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల సైన్సు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏకలవ్య మోడల్ స్కూల్ ఆర్‌సీవోను సస్పెండ్ చేయాలి -ఏఎస్పీ

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

ఇటీవల గత కొన్ని రోజుల క్రితం ప్రభుత్వ అధికారుల అనుమతి లేకుండా జిల్లాలో కొన్ని ఏకలవ్య మోడల్ స్కూల్‌లో జరుపుకున్న సంత్ సేవాలాల్ జయంతిపై ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు కొన్ని ఆధారాలు సేకరించే క్రమంలో ఏకలవ్య మోడల్ స్కూల్‌లో ఆర్‌సీవో ప్రోత్సాహంతోనే జరుపుకోవడం వెలువడ్డాయని ఏఎస్పీ నాయకుడు సోందె మల్లుదొర బుదవారం ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఏ కులానికి సంబంధించిన అధికారులు ఆర్‌సీవోలుగా ఉంటే ఆ కులానికి సంబంధించిన పండుగలు గిరిజన పాఠశాలలో జరిపిస్తారా అంటూ మండిపడ్డారు. ఈ ఘటనకు కారణమైన ఆర్‌సీవోపై విచారణ జరిపి చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని త్వరలోనే పూర్తి ఆధారాలతో పీవోను కలిసి పీవో దృష్టికి తీసుకెళ్ళామని సోందె మల్లుదొర పేర్కొన్నారు.

# బహిరంగ సభను విజయవంతం చేయాలంటూ బైక్‌ర్యాలీ : శంకరన్న






## విప్లవ పార్టీల ఐక్యతకు కలిసి ముందుకు సాగుదాం

*గుండాల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :*

మార్చి 3న ఖమ్మం పట్టణంలో విప్లవపార్టీల విలీన బహిరంగసభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలంటూ మండల కేంద్రంలో బుధవారం సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కార్యదర్శి కొమరం శాంతయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో ఇల్లెందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకరన్న, పార్టీ జిల్లా నాయకులు వాంకుడోత్ అజయ్‌లు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా, పిసిసి సిపిఐ (ఎంల్), సిపిఐ (ఎంఎల్) ఆర్ఐ మూడు విప్లవ పార్టీలు ఐక్యమై మార్చి 3, 4, 5 తేదీలలో ఖమ్మం పట్టనంలో జాతీయ మహాసభలు జరుపుకొని భారతదేశంలోనే ఒక బలమైన విప్లవపార్టీ సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్‌గా ఆవిర్భవిస్తుందని అన్నారు. భారతదేశాన్ని అనేక సామ్రాజ్యవాద శక్తులు దోపిడీ చేస్తున్నాయని ఇండియా అత్యంత క్లిష్టపరిస్తితిని ఎదుర్కొంటుందని చాలా ప్రమాదకరమైన అనువాద హిందుత్వ కార్పోరేట్ పాసిస్టు మతతత్వ రాజ్యస్థాపనను ఎదుర్కొనడానికి పాసిస్తు వ్యతిరేక శక్తులను ప్రజాస్వామిక శక్తులను కలుపుకొని బలమైన ప్రజా ఉద్యమాలు, నిర్మించాలని అన్నారు. మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ప్రజలకు నమ్మక ద్రోహం చేసిందని ఎన్నికల వాగ్దానాలను అన్నింటిని తుంగలో తొక్కిందని ప్రతి రంగానికి సబంధించిన ప్రజలపై ఎన్నోరకాల దాడులను చేస్తుందని ఆరోపించారు. ముఖ్యంగా అనగారిన వర్గాల జీవన పాధిపై దాడులకు పాల్పడుతుందని ముస్లిం మైనార్టీలపై దాడులు మరింత తీవ్రతరం చేసిందని విమర్శించారు. మార్చి 3వ తేదీన ఖమ్మం నగరంలో జరిగే భారీ బహిరంగ సభను, ప్రజాప్రదర్శనను జయప్రదం చేయాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. దేవళ్ళగూడెం గ్రామానికి చెందిన సూతారి భాస్కర్‌కు వారు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ మోటర్‌సైకిల్ ర్యాలీలో బొర్ర వెంకన్న, పూనెం మంగయ్య, తెల్లం రాజు, సనప కుమార్, దుగ్గి రియాజ్, ఈసం కృష్ణ, కోడూరి జగన్, మోకాళ్ళ ఆజాద్, పూనెం లక్ష్మయ్య, ఈసం సింగన్న, యనగంటి గణేశ్, వాగబోయిన మోహన్‌రావు, ప్రభాకర్, లక్ష్మినారాయణ, మోకాళ్ళ పోతయ్య, సుధాకర్, మోహన్, గణేశ్, రంగన్న, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# ‘మార్గదర్శిని’లో అబ్బురపరిచిన వైజ్ఞానిక ప్రదర్శన

## -ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

విద్యార్థులు అనునిత్యం తరగతి గదిలో చదివే సైన్స్ పాఠ్యాంశాలను ప్రయోగపూర్వకంగా చేసినప్పుడే విద్యార్థికి పూర్తి అవగాహన వస్తుందని అందుకు సైన్స్ ఫేర్ వేదికగా మారిందని మార్గదర్శిని గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్లు ఇల్లెందు మున్సిపల్ చైర్మెన్



దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, యాదగిరి రాంబాబు, ఆర్వపల్లి రాధాకృష్ణ అన్నారు. బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవంను పురస్కరించుకుని పాఠశాలలో విద్యార్థులు వివిధ అంశాలపై రూపొందించిన ప్రయోగాలను ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. సైన్స్ ఫేర్‌తో విద్యార్థులకు సైన్స్ యొక్క ప్రాముఖ్యత తెలుస్తుందని అన్నారు. అనునిత్యం మానవజీవన విధానంలో సైన్స్ ఎంతో కీలకంగా మారిందన్నారు. ఎంతో మంది శాస్త్రవేత్తలు తమ మేథాశక్తితో భూమి, చంద్రుడిపై అనేక



ప్రయోగాలు చేశారని తెలిపారు. అనునిత్యం ప్రయోగాలతో విద్యార్థులు ముందుకు సాగాలని తెలిపారు. స్వదేశీ పరిజ్ఞానం ముందు ఇతర



దేశాలు దిగదుడుపుగా మారుతున్నాయని అన్నారు. వికసిత్ భారత్ నినాదంతో వైజ్ఞానిక రంగం మరింత ముందుకు దూసుకుపోతుందని అన్నారు. యువశాస్త్రవేత్తలు నూతన ఆవిష్కరణలను కనుగొంటున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వివిధ ప్రయోగాలను వారు ఆసక్తిగా తిలకించారు. ప్రయోగం పనితీరును విద్యార్థులు వివరించారు. అదే విధంగా విద్యార్థులకు చిత్రలేఖనం, క్విజ్, స్పీచ్ తదితర అంశాలపైనా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఆర్వపల్లి రాధాకృష్ణ సైన్స్ ఫేర్‌లో పాల్గొన్న ప్రతి విద్యార్థిని ప్రోత్సహించే విధంగా ప్రత్యేక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే ప్రయోగాలు చేయించిన సైన్స్ ఉపాధ్యాయురాలు యాస్మిన్‌ను అభినందించారు. ఉపాధ్యాయులు ఒభళ్లోజు



వెంకన్న, కంది గోపి, కోటేశ్వర్‌రావు, సతీశ్, షాహెద, విజయశ్రీ, రోజ, మమత, సింధు,




రజిని, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం బహిరంగ సభను విజయవంతంచేయండి:

*ఇల్లందు,అర్బన్,ఫిబ్రవరి, ప్రబాతవార్త28:*

సీపీఐ ఎంఎల్‌లోని మూడు వర్గాలు సంయుక్తంగా ఖమ్మంలో నిర్వహించే బహిరంగసభను విజయవంతం చేయాలని కోరుతు పట్టణంలో ప్రజాపంథ అద్వర్యంలో

మోటారు సైకిల్ ర్యాలీ నిర్వమించారు. ఈ సందర్భంగ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి సర్సయ్య మాట్లాడుతూ,బిజేపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు.రాజ్యాంగ ద్వార సంక్రమించిన హక్కులను కాలరాస్తుందన్నారు.బిజేపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న ప్రతిపక్ష పార్టీల నాయకులపై ప్రభుత్వాలపై ఐటీ,ఈడీ,సీబిఐలను ఉసిగొలిపి అణిచివేతకు గురిచేస్తుందన్నారు.దీని కోసం అన్ని పార్టీలు ఏకతాటిపై వచ్చి రాజ్యాంగ వ్యతిరేఖ శక్తులను ఓడించాల్సిన అవసరం ఉందన్నారు.ఇదిఇలా ఉండగ ఖమ్మంలో మార్చి



4న జరిగేబహిరంగ సభను విజయవంత చేయాలని పిలుపుని చ్చారు.ఈ సమావేశంలో భాస్కర్, వెకటేశ్వర్లు, యాకుబ్‌పావళి, గురునాధం,వీరన్న,బిక్షవతి,రమేష్, ప్రవీన్,గంగాధర్ శేషయ్య పాల్గొన్నారు.




## ప్రారంభమైన మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలు



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఇల్లెందులో మొత్తం నాలుగు సెంటర్లను ఏర్పాటు చేయగా విద్యార్థులందరూ నిర్దేశించిన సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులను నిబంధనల ప్రకారం పూర్తిగా తనిఖీ చేసిన తర్వాతనే పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. గురువారం నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానున్నాయి. విద్యార్థులకు పరీక్షా కేంద్రాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను చేశారు. పురపాలకం ఆధ్వర్యంలో తాగునీటిని అందుబాటులో ఉంచారు.

## 17కి 17 ఎంపీ సీట్లు గెలుస్తాం: బిజేపి

## కాంగ్రెస్-బిఆర్ఎస్ అంతర్గతదోస్తులు



*ఇల్లందు,ర్బన్,ఫిబ్రవరి, ప్రబాతవార్త28:*

దేశంలో బిజేపి గాలి వీస్తుందని ఏ రాష్టానికి వెళ్ళిన ముచ్చటగ మూడోసారి కేంద్రంలో బిజేపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి చరిత్ర సృష్టించనుందనిఇదే తరహ బిజేపి హవ తెలంగాణలోను ఉందని త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో 17కి 17 సీట్లు గెలవనున్నట్లు బిజేపి మాజీ ఎమ్మెల్యే,క్లస్టర్ ఇంచార్జీ ధర్మారెడ్డిప్రేమ్‌చంద్‌రెడ్డిలు ఆశాభావం వ్యక్తం చేశారు.బుధవారం బిజేపి కార్యాయలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారుదేశానికి గత పదేళ్లుగా అవినీతి రహిత పాలనను అందించిన ఘనత బిజేపికే ప్రధాని మోదీకి దక్కుతుందన్నారు.ఇదే తరహ పాలన మరో ఐదేళ్ళు కొనసాగాలని దేశ ప్రధానిగా మూడో సారి ఎన్నిక కావాలనిప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు.బిజేపి వివిధ రంగాల్లో తీసుకోని వస్తున్న సంకరణలు,మార్పులు అభివృద్ధిని చూసి ఓర్వలేని కాంగ్రెస్,వివిధ రాష్ట్రాల్లోఉన్న చిన్నచితక ప్రాంతీయ పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నరని ఆరోపించారు.జాతీయ పార్గీగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ ఇండియా కూటమితో బిజేపిని ఓడించాలని చూస్తే కూటమి ఏర్పడిన మూడునాళ్లకే ముక్కులు చెక్కలు అయిందన్నారు.ఇదిఇలా ఉండగ రాష్టంలో అబద్దాల పాలన కొనసాగిస్తున్నకాంగ్రెస్,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయటంలో విఫలం చెందారన్నారు.అమలకు సాధ్యం కాని హామీలుఇచ్చి కాలయాపన చేస్తున్నట్లు ఆరోపించారు.అదికారంలోకి రాగానే కాళేశ్వరం ప్రాజెక్టు పై విచారణ చేయిసామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు అదిశగా చర్యలు తీసుకోవటం లేదన్నారు.అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ బిఆర్ఎస్ ఒక్కటయ్యాయన్నారు.ఏది ఏమైన దేశంలో బిజేపి మూడో సారి అదికారంలోకిరాబోతుందని,ఈ సమావేశంలో బిజేపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడురంగకిరన్,నాళ్ళ సోమసుందర్,గోపికృష్ణ,సంజీవ్‌రెడ్డి,బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,యాప సీతయ్య,మహేష్,మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## నూటికి నూరుశాతం ఫలితాలు సాధించాలి



*దమ్మపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:*
త్వరలో జరిగే 10వ తరగతి వార్షిక పరీక్షల్లో గురుకుల విద్యార్థులు నూటికి నూరుశాతం ఫలితాలు సాధించి మంచి గ్రేడ్ పాయింట్‌లు సాధించాలని డిడి మనియమ్మ ఆకాంక్షించారు. బుధవారం మండల పరిధిలోని పార్కెలగండి ఆశ్రమ గిరిజన గురుకుల పాఠశాలలో జరిగిన ఫెయిర్‌వెల్ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిడి మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని, ఆశ్రమ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. పరీక్షలు అంటే భయం వద్ద ఎటువంటి ఆందోళన లేకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐటిడిఎ స్పోర్ట్స్ అధికారి బి గోపాలరావు, పాఠశాల హెచ్ఎం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



*అశ్వారావుపేట టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:*
మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సివిరామన్ జయంతి సందర్భంగా జరుపుకునే ఈ వేడుకల్లో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శనను హెచ్ఎం హరిత ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో విజ్ఞాన ప్రదర్శన కీలక పాత్ర పోషిస్తుందని ప్రతీ విద్యార్థి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ సందర్భగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసి 'డి' నుండి 'ఎ' లోకి మార్చాలి

### ఎమ్మెల్యే జారెకు మేర (దర్జీ) సంఘం వినతి

*దమ్మపేట ఏజెన్సీ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:*
అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు దమ్మపేట మేర (దర్జీ) ల సంక్షేమ సంఘం బిసి డి నుండి ఎ లోకి మార్చాలని వినతిపత్రం అందజేశారు. బుధవారం టైలర్స్ డే వేడుకల సందర్భంగా దమ్మపేట విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టైలర్స్ యూనియన్ అధ్యక్షుడు మేడిది గౌరయ్య, దమ్మపేట మేర సంఘం అధ్యక్షులు గట్ల సర్వేశ్వరావులు మాట్లాడుతూ తెలంగాణలో 10 లక్షల మందికి పైగా ఉన్న మేర కుస్థులను బీసిడిలో చేర్చారని, బీసిడి నుండి ఎ లోకి మార్చాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కుట్టు మిషన్లను అందించాలని, అలాగే తక్కువ వడ్డీకి బ్యాంకు రుణాలు ఇప్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప జేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె స్పందిస్తూ మేర కులస్థులను అన్ని విధాలుగా ఆదుకుంటానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. టైలర్స్ డే సందర్భంగా సీనియర్ టైలర్లు వానరాసి కోటేశ్వరరావు, మేడిది గౌరయ్య, గట్ల వెంకన్నలను ఎమ్మెల్యే జారె శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే జారెను మేర కులస్థల సంఘం నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మేర సంఘం అధ్యక్షులు తాళ్ల రవి, వైస్ ఎంపిపి ధార మల్లిఖార్జునరావు, మండల కాంగ్రెస్ నాయకులు జెవి సత్యనారాయణ, రాంబాబు, చిన్నశెట్టి యుగంధర్, చామర్తి గోపి శాస్త్రి, అశ్వారావుపేట మేర సంఘం అధ్యక్షులు జనగ్ దమ్మపేట మేర సంఘ కార్యదర్శి గట్ల సతీష్, ట్రెజరర్ సాయి, నిమ్మల వెంకటేశ్వరరావు, మేడిది వెంకట రత్నం, ఆర్. సురేష్, రావెల్లి అజయ్ కుమార్, డికొండ నర్సింహారావు, శ్రీను, రాంబాబు, వెంకన్న, రాఘవలు, కుమారస్వామి,తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మహాసభలు విజయవంతం చేయాలి



*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:*
మార్చి 3,4,5 తేదీల్లో ఖమ్మంలో జరుగు జాతీయ యూనిటీ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) డివిజన్ నాయకులు గోకినేపల్లి ప్రభాకర్ పిలుపునిచ్చారు. బుధవారం సభల విజయవంతానికై చేపట్టిన ద్విచక్రవాహన ర్యాలీ ప్రభాకర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం అశ్వారావుపేటలోని పార్టీ కార్యాలయంలో కంగాల కల్లన్న అధ్యక్షతన జరిగిన సభలో ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను ధ్వంసం చేస్తుందని ఈక్రమంలో దేశంలో బలమైన విప్లవ పార్టీ నిర్మాణం అవసరమని అన్నారు. ఈ నేపథ్యంలో జరుగు బహిరంగ సభలకు మండల నుండి విప్లవ అభిమానులు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మల శ్రీరాములు, మల్లేష్, అర్జున్, లక్ష్మణరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

## తొలిరోజు 43 మంది గైర్హాజరు



*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:*
ఇంటర్ మీడియట్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు బుధవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మండల కేంద్రం అశ్వారావుపేటలో వికెడివిఎస్ రాజు జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల,



మైనార్టీ గురుకుల కళాశాల పరీక్షా కేంద్రాల్లో పరీక్ష వ్రాసేందుకు నిర్ణీత సమయం కంటే ముందుగానే విద్యార్థిని, విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. కేంద్రాల వద్ద నోటీస్ బోర్డులో ఏర్పాటు చేసిన హాల్‌టికెట్ నెంబర్‌లను పరిశీలించి కేంద్రంలోని తమ తమ పరీక్ష జరుగు గదికి విద్యార్థులు చేరుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ నేపథ ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద పోలస్ బందోబస్తు నిర్వహించి పటిష్ట చర్యలు చేపట్టారు. కాగా తొలిరోజు ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థులు మూడు కేంద్రాలకు గాను 895 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు వ్రాయాల్సి ఉండగా 852 మంది హాజరు కాగా 43 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు.



# అశ్వారావుపేట వార్త



## గీతాంజలి పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ప్రదర్శన



*దమ్మపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:*
జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని దమ్మపేట మార్కెట్‌యార్డులో గల గీతాంజలి పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ క్రమంలో పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనున తిలకించారు. విద్యార్థులతో మాట్లాడి వాటి యొక్క పనితీరును తెలుసుకున్నారు. ప్రస్తుత కాలంలో ప్రతీ అంశం సైన్స్‌తో ముడి పడి ఉందని అన్నారు. విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇటువంటి ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్, గోపిశాస్త్రి, పాఠశాల సిబ్బంది, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన మండల నాయకులు



*దమ్మపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మండల కాంగ్రెస్ నాయకులు పలువురు కలుసుకొని పలు సమస్యలపై వినతిపత్రాలను అందజేశారు. తుమ్మల స్వగ్రామం గండుగులపల్లి వచ్చిన నేపథ్యంలో పలువురుఆయన ఇంటి వద్దశాసనసభ్యులు జారె ఆదినారాయణతో కలుసుకొని మాట్లాడారు. మండల పరిధిలోని దిబ్బగూడెం నుండి ఉసిర్లగూడెం వరకూ రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఊట్లపల్లి నుండి పామాయిల్ ఫ్యాక్టరీకి వచ్చు వాహనాలు రద్దీ నేపథ్యంలో రోడ్డును విస్తరించాలని మంత్రిని కోరారు. ఇతర సమస్యలపై ప్రస్తావించగా మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుద్దే కోటేశ్వరరావు, శ్రీరాములు ప్రసాద్, గుత్త రాజా, వెంకటేష్, మురళి, తిరువీధుల జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## పేటలో టైలర్స్‌డే వేడుకలు



*అశ్వారావుపేట టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:*
అశ్వారావుపేటలో బుధవారం టైలర్స్‌డే వేడుకలను ఘనంగా స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ వద్ద కుట్టు మిషన్ సృష్టికర్త ఎలియాస్ హోవ్ చిత్రపటానికి దర్జీలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీను, శ్రీలక్ష్మిలు మాట్లాడుతూ మాట్లాడుతూ టైలర్స్‌ను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని, డబుల్‌బెడ్‌రూమ్ గృహాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం స్థానిక అమ్మపసేవా సదనంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అదే విధంగా సీనియర్ దర్జీలను శాలువాలతో సత్కరించారు.

## గృహాలకు ఇంటి నెంబర్ పత్రాలను మంత్రి అందజేత



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ 59వ డివిజన్ దానవాయిగూడెంలో రూ.3కోట్ల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్, సైడ్ డ్రైయిన్స్ నిర్మాణ పనులకు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం జీవో 58 ద్వారా క్రమబద్ధీకరణ అయిన గృహాలకు ఇంటి నెంబర్ పత్రాలను మంత్రి అందజేశారు.

### రంగంలోకి దిగిన ఇరిగేషన్ శాఖ ఛీఫ్ ఇంజనీరింగ్ బృందం

## -ఐదు రోజుల్లో జలాశయాలకు విడుదల చేయిస్తాం

## -దేవాదుల ప్రాజెక్టు ఛీఫ్ ఇంజనీర్ రమేష్

గుండాల, ప్రభాతవార్త :

వ్యవసాయ రైతంగానికి సాగునీరు లభించక మన్నీరు, మున్నీరు అవుతున్న సాగునీటి విడుదలపై ప్రభాతవార్త ప్రత్యేక కథనాలతో వాస్తవ సంఘటనలను వెలుగులోకి తెచ్చింది. సోమవారం వార్త దినపత్రికలో తలపున్నే రిజర్వాయర్ ... తడవని మత్తడి శీర్షికతో పాటు మంగళవారం నిట్టనిలువునా జలదోపిడి ... నిద్రావ్యస్థలో అధికార యంత్రాంగం అనే శీర్షికలతో మరో ప్రత్యేక కథనంతో వెలుగులోకి తేవడంతో ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులను కుదిపేసినట్లు అయ్యింది. నవాబుపేట రిజర్వాయర్‌లో నీళ్ళు లేక వెలవెలబోతున్నా సంఘటనపై ప్రభాతవార్త వెలుగులోకి తెచ్చిన ప్రత్యేక కథనాలకు దేవాదాల ప్రాజెక్టు నిర్వాహాన్ని పర్యవేక్షిస్తున్న వరంగల్ ఛీఫ్ ఇంజనీర్ రమేష్ సారధ్యంలో ప్రత్యేక బృందం అధికారులు మంగళవారం క్షేత్రస్థాయిలోని వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడానికి స్టేషన్‌ఘన్‌పూర్ మండలం బోయినిగూడెం గ్రామం వద్ద పాలకుర్తి నియోజకవర్గానికి రిజర్వాయర్ నీళ్ళు వెళ్ళేందుకు ఏర్పాటు చేసిన 4ఎల్ కాలువను అనుసంధానం చేసిన వద్ద తక్షణమే రెగ్యులేటర్ గేట్లు ఏర్పాటు చేయాలని కింది స్థాయి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బోయినగూడెం నుండి నవాబుపేట రిజర్వాయర్ వరకే వచ్చే ప్రధాన కాలువకు సీసీతో పాటు లైనింగ్ నిర్మాణ పనులను ప్రారంబించేలా అందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. 5 రోజుల్లోగా నవాబుపేట రిజర్వాయర్‌లోకి జలాశయాలను నింపి గుండాల, లింగాలఘనపురం, దేవరప్పుల మండలాలకు సాగునీటిని విడుదల చేయాలని ఛీఫ్ ఇంజనీర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. స్టేషన్ ఘన్‌పూర్‌నుండి నవాబుపేట రిజర్వాయర్‌లకు వచ్చే ప్రధాన కాలువలో పేరుకుపోయిన ఇసుక మేటలతో పాటు చెత్తచెదారాన్ని తక్షణమే తొలగించాలని యంత్రాలను బోయినగూడెం సమీపంలోకి తెప్పించి స్వయంగా పనులు ప్రారంభించారు. పనులను ఎప్పటికప్పుడు దగ్గరుండి పర్యవేక్షించి సకాలంలో పూర్తి చేయాలన్నారు. నవాబుపేట రిజర్వాయర్‌లోకి వచ్చే సాగునీటిని దారి మళ్ళీస్తే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులకు మార్గదర్శకాలను సూచించారు. గుండాల మండలంలో అసంపూర్తిగా ఆగిపోయిన కాలువల నిర్మాణాలను తవ్వడంతో పాటు కాలువల తవ్వకంలో భూములు కోల్పోయిన రైతులకు మిగిలిపోయిన పరిహారాన్ని చెల్లించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఆయన వెంట దేవాదుల ప్రాజెక్టు ఎస్ఈ సురేష్, ఈఈ డీ.వినయ్‌బాబు, డీఈ శేషగిరి రామకృష్ణ, ఏఈ రఘు, పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఇచ్చిన పెన్షన్ పెంపు హామీని వెంటనే అమలు చేయాలి

వలిగొండ, ,ప్రభాతవార్త :

ఎన్‌పీఆర్‌డీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ మండలంలోని టౌన్ హెడ్ కోటర్‌లో మార్కెట్ చర్చి కాలనీ నమిలి కాల్వ గ్రామంలో జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో దివ్యాంగుల పెన్షన్ రూ.6వేలు ఇస్తామని పొందుపరచడం జరిగిందని, ఈ హామీని వెంటనే నెరవేర్చాలని, అదేవిధంగా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాన్ని, ఉచితంగా విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎర్ర బజార్ జిల్లా నాయకులు బర్ల పార్వతి, జిల్లా నాయకులు బలుగూరి అంజయ్య, దక్షిరాలు మార్కెట్ చర్చి కాలనీ అధ్యక్షురాలు ఎదురుగట్ల కొమరమ్మ, కార్యదర్శి ఎదురుగుట్ల రవి, ఏ.అంజమ్మ, ఏ.ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినుల అభ్యున్నతే రోటరీ లక్ష్యం



బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

వెల్జాన్ ప్రాజెక్టు పేరుతో రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ వారి సహకరాంతో రూరల్ తెలంగాణ వ్యాప్తంగా వెయ్యి మంది విద్యార్థినీలకు వెయ్యి సైకిళ్లు ఉచితంగా అందజేస్తున్నట్లు, అందులో భాగంగానే రోటరీ క్లబ్ ఆప్ రివర్ సైడ్ భద్రాచలం వారు నాగినేనిప్రోలు రెడ్డిపాలెం ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 6గురు విద్యార్థినీలకు ఉచితంగా సైకిళ్లు బహుకరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రోటరీ ఇంటర్నేషనల్ తెలంగాణ రాష్ట్ర, గుంటూరు ప్రకాశం జిల్లాల గవర్నర్ డాక్టర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్య, వైద్యం, ఆరోగ్యం, సాగునీరు, త్రాగునీరు, పర్యావరణ పరిరక్షణ, తల్లి పిల్లల సంరక్షణ కోసం తమ రోటరీ సంస్థ కట్టుబడి ఉందని, అందులో భాగంగానే అనేక సేవా కార్యక్రమాలు తమ సంస్థ ద్వారా జరుగుతున్నామయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బూశిరెడ్డి శంకర్ రెడ్డి సతీమణి, రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా ప్రథమ మహిళ అన్నపూర్ణ, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు యధుసింహ రాజు, రోటరీ క్లబ్ ఆఫ్ భద్రచలం రివర్ సైడ్ ప్రెసిడెంట్ ఎలక్ట్, ఆయుర్వేద వైద్యులు డాక్టర్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## బండారి వెంకటేశ్వర్లుకు సీపీయం ఘననివాళి



బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మాజీ మండల కార్యదర్శి బండారి వెంకటేశ్వర్లు 3వ వర్ధంతి సభ బూర్గంపహాడ్ మండలంలో నకిరిపేట గ్రామంలో బండారి స్థూపం వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి.నర్సా రెడ్డి పాల్గొని బండారి వెంకటేశ్వర్లుకు పూలదండ వేసి ఘనంగా నివాలులు అర్పించారు. జెండా ఆవిష్కరణ మండల కమిటీ సభ్యులు పాండవుల రామనాథం ఎగరవేస్తూ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు శ్యామల అజయ్ కుమార్, గుంటక కృష్ణ, రాయల వెంకటేశ్వర్లు, కందుకూరి నాగేశ్వరావు, కనకం వెంకటేశ్వర్లు, బుర్ర వెంకన్న, పాపినేని చందర్రావు, కంత్రి ప్రతాప్, బుర్ర మల్లయ్య, మీండీ ఏసయ్య, బానోత్ బాలాజీ, సంజీవయ్య, బానోత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



స్థానిక ఐటీసీ అనుబంధ సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్‌భద్ర, సారపాక వారి ఆధ్వర్యంలో స్థానిక సారపాక గ్రామంలో గల ప్రభుత్వ కళాశాలలో త్రాగు నీరు ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈ వాటర్ ప్లాంట్‌ని ఎక్స్‌వైఎల్‌ఈఎం సంస్థ వారు అందజేశారు. ఈ ప్లాంట్ ఫౌండేషన్‌కి హబెర్ కెమికల్ సంస్థ సహాయం చేసింది. స్కూల్ విద్యార్థులకు, సిబ్బందికి ఎంతోగానో ఉపయోగకరమని స్కూల్ యాజమాన్యం ఐటీసీ రోటరీ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రస్తుత రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జయంత్ కుమార్ దాస్, సెక్రెటరీ కేవీఎస్ గోవిందరావు నిర్వహించగా ఈ కార్యక్రమంలో ఐటీసీ యూనిట్ హెడ్ ప్రణవ్ శర్మ, మాజీ ప్రెసిడెంట్ భాస్కరరావు, మాజీ సెక్రెటరీలు కునిశెట్టి రాంబాబు, చెంగల రావు, యాగీ చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## శివాలయం వీధిలో హ్యాండ్ బోర్‌కు మరమ్మత్తులు



కామేపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:

కామేపల్లి శివాలయం వీధిలోని మోసం రాములు ఇంటి వద్ద హ్యాండ్ బోర్‌కు మరమ్మత్తులు బుధవారం నిర్వహించారు.హ్యాండ్ బోర్ నుండి నీరు సమృద్ధిగా వచ్చేందుకు కొత్త సిలిండర్, నూతన పైప్‌లు వేయడం జరిగింది.అట్టి పనులను పంచాయితీ కార్యదర్శి పెంద్ర అనిల్‌కుమార్ పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో బోర్ మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీనారాయణ, పంచాయితీ ఉద్యోగులు, స్ధానికులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కామేపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం కొత్త లింగాల విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తులు కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని కొత్తలింగాల టౌన్ ఫీడర్, పాత లింగాల ఫీడర్, గోవింద్రాల ఫీడర్, పండితాపురం ఫీడర్లకు కరెంట్ సరఫరా గురువారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు నిలిపి వేయడం జరుగుతుందని ఏఈ ఎన్.శ్రీనివాస్‌లు బుధవారం తెలిపారు.ఈ విషయాన్ని గమనించి విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

## పల్స్ పోలియో కార్యక్రమంపై నేడు మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం

కామేపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:



కామేపల్లి మండలంలో ఆదివారం నుండి 3రోజుల పాటు నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంపై గురువారం ఉదయం 11గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ నెల్లూరి చందన బుధవారం తెలిపారు. మండల స్థాయి అధికారులు పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## సమ్మక్క-సారలమ్మ ఆలయం అభివృద్ధికి దనూరి బాలరాజు దంపతులు వితరణ

కామేపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలోని సమ్మక్క-సారలమ్మ ఆలయం అభివృద్ధికి ఖమ్మం అగ్రికల్చర్ ఏడిఏ ఆఫీస్‌కు చెందిన టైపిస్ట్ దనూరి బాలరాజు, నాగమణి దంపతులు బుధవారం వితరణ అందజేశారు.అమ్మవారి గద్దెలకు స్టీల్ రెల్లింగ్‌కు చేయూతనదించారు.దీంతో భక్తులు, గ్రామస్తులు, నిర్వాహకులు బాలరాజు దంపతులను అభినందించి వారి దాతృత్వాన్ని కొనియాడారు.మినీ మేడారం జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఆటో మొబైల్ షాప్‌ను ప్రారంభించిన దయానంద్



*తల్లాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

తల్లాడలో ఆటో మొబైల్స్ దుకాణాన్ని సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు, ప్రజలకు అనుకూలంగా ఉండే విధంగా వ్యాపారం నిర్వహించాలని నిర్వాహకుడు కటికి కాంతారావును కోరారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి, పిసిసి నాయకులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో అన్నదానం



*తల్లాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

సాయిబాబా ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అన్నారుగూడెంలో అన్నదాన కార్యక్రమాన్ని డాక్టర్ మట్టా దయానంద్ ప్రారంభించారు. రెండు రోజుల నుండి సేవా కార్యక్రమాలు జరుగుతుండగా ముగింపు రోజు మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు హాజరు కాగా, అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మట్టా దయానంద్‌ను మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత సన్మానించగా, సర్పంచ్ కుటుంబాన్ని దయానంద్ సన్మానించారు. ఏది ఏమైనా సాయిబాబా ఆలయ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన దివంగత దిరిశాల భద్రయ్య లేని లోటు వార్షికోత్సవంలో కొట్టొచ్చినట్లు కనపించింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్లూరు ఆర్డీఓగా శ్రీనివాస్

*కల్లూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారిగా కె. శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టనున్నారు. పరకాల ఆర్డిఓగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ కల్లూరు ఆర్డీఓగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఇక్కడ పనిచేసిన ఆర్డీఓ అశోక్ చక్రవర్తి నారాయణఖేడ్ రెవెన్యు డివిజన్‌కి బదిలీ అయ్యారు. అతి తక్కువ కాలంలోనే విధులు నిర్వహించిన అశోక చక్రవర్తి రాష్ట్ర ఎన్నికలలో భాగంగా సత్తుపల్లి శాసనసభ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించడంలో తన సత్తాను చాటారు.

## అన్నారుగూడెంలో సివి రామన్‌కు నివాళులు



*తల్లాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

సివి రామన్ జయంతిని పురస్కరించుకుని బుధవారం ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. సివి రామన్‌కు అవార్డు రావడంతో సైన్స్‌కు ప్రాధాన్యత ఏర్పడిందని, నేటి విద్యార్థులు సీవి రామన్‌ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## పల్స్ పోలీయో నిర్వహణపై టాస్క్‌ఫోర్స్ సమావేశం



*పెనుబల్లి రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

మార్చి నెల 3వ తేదీన జరిగే పల్స్ పోలీయో కార్యక్రమ నిర్వహణపై బుధవారం ఎంపిడిఓ అన్నపూర్ణ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయం నందు టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సీహెచ్. కిరణ్‌కుమార్ మాట్లాడుతూ పెనుబల్లి మండలంలో ఐదేళ్ళలోపు 3563 మంది పిల్లలకు పోలీయో చుక్కలు వేయుటకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని, మండలంలో అన్ని గ్రామాలకు ఆరు రూట్లుగా విభజించి మొత్తం 60 బూత్‌ల ద్వారా ఒక మొబైల్ టీమ్, బస్టాంగ్‌లో ట్రాన్సిట్ టిమ్‌లను ఏర్పాటు చేసి, ఆదివారం మిగిలిన పిల్లలకు సోమ, మంగళ వారాలలో గృహాలు సందర్శనలో 89 టీమ్స్ ద్వారా వంద శాతం పూర్తి చేయుటకు ఏర్పాట్లు చేయడం అయిందని, ప్రజలందరూ మీ ఇళ్ళల్లోని ఐదేళ్ళలోపు పిల్లలకి తప్పనిసరిగా పోలీయోచుక్కలు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అన్నపూర్ణ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్‌కుమార్, ఏసిడిపిఓ మెహరున్నీసాబేగం, హెచ్ఈఓ శ్రీనివాస్, హెచ్ఎస్. ప్రకాశరావు, పొట్టెమ్మ, నిర్మలకుమారి తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరీభా గాంధీ బాలికల విద్యాలయంలో నేషనల్ సైన్స్ వేడుకలు

*పెనుబల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



మండల పరిధిలోని కస్తూరీభా గాంధీ బాలికా విద్యాలయం నందు బుధవారం నేషనల్ సైన్స్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిష న్‌ను కల్లూరు సీఐ వెంకటేశం సందర్శించారు. సైన్స్ డే సందర్భంగా క్విజ్, పోస్టర్ మేకింగ్, వ్యాసరచన, రంగవల్లుల పోటీలను నిర్వహించారు. సీఐ కుమారుడు రోనిత్ జన్మదినం సందర్భంగా పాఠశాలలో ఆర్ఫాన్, సెమీ ఆర్ఫాన్ విద్యార్థినులకు స్వీట్లు, ఫ్రూట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సీహెచ్. వెంకట రమణ పాల్గొన్నారు.

## కల్లూరులో టైలర్స్ డే వేడుకలు

*కల్లూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*




కుట్టు మిషన్ కనిపెట్టిన విలియమ్స్ హో జన్మదినం సందర్భంగా బుధవారం పట్టణంలో టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సామూహిక వన భోజనాలు ఏర్పాటు చేశారు. తరువాత నూతన కమిటీను ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులుగా బైర్ల కాంతారావు, ముఖ్య సలహాదారులుగా మర్రెల శ్రీనివాసరావు, గట్ల మహేష్, నూతన అధ్యక్షుడిగా రామవరపు వెంకన్న, వైస్ ప్రెసిడెంట్‌గా కోట సరోజ, యండి. నాజ్ షరీఫ్, సెక్రటరీగా షఫీవలీ, జాయింట్ సెక్రటరీగా హుస్సేన్, ఉబ్బన మోహన్‌రావు, ట్రెజరరీగా నాగిరెడ్డితో పాటు మరో ఎనిమిది మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గట్ల వెంకటేశ్వరరావు, మేకల స్వామి దాస్, షాహీద్, వెంకట నారాయణ, కె.శ్రీను, రహీం, రాంబాబు, నాగేశ్వరరావు, రమేష్ పాల్గొన్నారు.

### ఆరంభ సూరత్వంగా కాకుండా

# సైన్స్ ప్రయోగాలు ఉపయోగపడాలి

*తల్లాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

1987లో సివి. రామన్‌కు నోబుల్ అవార్డు రావడంతో అప్పటి నుండి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఒక్క రోజు మాత్రమే వారు పుట్టిన రోజులుగా సైన్స్ దినోత్సవాన్ని జరుపుకునే పరిస్థితి కనిపిస్తుంది. సాధారణంగా ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులే తల్లిదండ్రులు ఇచ్చిన డబ్బులతో పరికరాలు తయారుచేసుకుంటారు. సర్వసాధారణంగా ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రుల తమ పిల్లలు ప్రయోజకులు



కావాలనే లక్ష్యం 90 శాతం మందికి ఉంటుంది. నిత్యం సైన్స్ పైనే ఆధారపడటం వలన ఉపాధ్యాయులకు కూడా నేర్పాలనే ఆలోచన వస్తే విద్యార్థులు కూడా నేర్చుకోవాలనే కోరిక ఉంటుంది. ఉపాధ్యాయులకు నేర్పాలనే ఆలోచన



నేర్చుకుందామని విద్యార్థులకు విజ్ఞత లేనప్పుడు ఏడాదికోసారి సైన్స్ దినోత్సవాలు నిర్వహించినా ప్రయోజనం శూన్యం అని చెప్పవచ్చు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో సైన్స్‌పైనే ఆధారపడి ఉండగా ఏడాది పొడవునా పనికి రాని కార్యక్రమాలకు గంటల తరబడి ఎండల్లో నిలబడే కార్యక్రమాలకు స్వస్తి పలికి, ప్రయోజనం కలిగే కార్యక్రమాలకు ఉపాధ్యాయులు కానీ, పాఠశాలల యాజమాన్యాలు కాని ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఉంది. బుధవారం స్థానిక బాల భారతి విద్యాలయంలో హైస్కూల్ హెచ్‌ఎం పారుపల్లి ప్రసూన సివి. రామన్ చిత్రపటానికి నివాళులర్పించి, విద్యార్థులు తయారుచేసిన స్టాళ్ళను ఆశక్తిగా పరిశీలించి, సమాధానాలను రాబట్టారు. అలాగే మానవ శరీరం అంతర్గత అవయవాల నమూనా కొరకు పాఠశాలకు రూ. 5 వేలు వితరణ అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, డైరెక్టర్ శ్రావణి, ప్రిన్సిపాల్ రామారావు, ఇంఛార్జి లగడపాటి మాధవి, వెంకటేష్, చింటు, అరుణ్ పాల్గొనగా యూనివర్సల్ విద్యాలయంలో విద్యార్థులు తయారుచేసిన పరికరాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను కరస్పాండెంట్ టికె. ప్రసన్నన్, మేరీసోఫియా బహుమతులను అందజేశారు. అలాగే తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాలలో తొలిసారిగా కాంటెజెన్సీ నిధులతో చేశారో.. లేక హెచ్‌ఎం స్వంతఖర్చులతో చేశారో తెలియదు కానీ సైన్స్ దినోత్సవాన్ని మాత్రం ఘనంగా జరుపుకున్నారనే చెప్పవచ్చు. ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు బడుగు, బలహీన వర్గాల విద్యార్థులే చదువుకుంటున్న నేపథ్యంలో వారికి వీటిపై అంత ఆశక్తి ఉండదు. ఎందుకంటే సైన్స ప్రదర్శన అంటే ఖర్చుతో కూడుకుంది కాబట్టి ఉపాధ్యాయులు కూడా అంత ఆశక్తి కనబరచరు. ఏది ఏమైనా ప్రభుత్వపాఠశాలల్లో కూడా భవిష్యత్తులో సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్యక్రమాలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# కబ్జాకి గురైన ప్రభుత్వ భూమి పరిశీలన

## అక్రమ వెంచర్ పై కఠిన చర్యలు డీటీసీపీవో ప్రసాద్

### హద్దులు ఏర్పాటు చేసిన అధికారులు

*ముదిగొండ,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన ముదిగొండ తహాశీల్దార్ కార్యాలయం సమీపంలో ముదిగొండ రెవిన్యూ సర్వే నెంబర్ 49,50 మధ్య ఉన్న కబ్జాకి గురైన ప్రభుత్వ భూమిని డీటీసీపీవో ప్రసాద్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆక్రమార్కులు కబ్జా చేసి కుంట లెక్క భూమిని రిజిస్టర్ చేసి విక్రయించిన భూమిని ఆయన నిశితంగా పరిశీలించారు. ముదిగొండలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి భూమాఫియా, అక్రమారులు అనుమతి లేకుండా వెంచర్ వేసి, కుంటలు లెక్క వ్యవసాయ భూమిని రిజిస్టర్ చేసి విక్రయించుకొని దందా కొనసాగించిన విషయాన్ని అనేక ధినపత్రికలలో పలుమార్లు వార్త కథనాన్ని ప్రచురించిన విషయం విధితమే.... ఈ వార్త కథనానికి స్పందించిన రెవిన్య, పంచాయితీ అధికారులు కబ్జాకి గురైన ప్రభుత్వ భూమిని సర్వే చేయించి హద్దులు, బోర్డు ఈ నెల 12న ఏర్పాటు చేసిన విషయం కూడా విధితమే. దీంతో రెచ్చిపోయిన అక్రమార్కులు రాత్రికి రాత్రే



హద్దులు, బోర్డును తొలగించిన విషయంపై ఈనెల 13న ప్రభుత్వ భూమిలో హద్దులు, బోర్డు మాయం అని పలు ధినపత్రికలలో వార్త కథనాలు ప్రచురించడమైనవి.... ఈ వార్తకు స్పందించిన జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశాల మేరకు డీటీసీపీవో ప్రసాద్ కబ్జా భూమిని సందర్శించి పరిశీలించి సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాఉడతూ... అనుమతి లేకుండా లేఆవుట్‌లు వేసి ప్రభుత్వ భూమిని ఆక్రమించి విక్రయిస్తున్న అక్రమదారులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని రోడ్లు వేసి కుంటలు ప్లాట్లుగా విక్రయించిన విషయంపై నివేదిక తయారు చేసి జిల్లా కలెక్టర్‌కు అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే జైలు గతేనన్నారు. ఆయన వెంట తహాశీల్దార్ ఎర్లపాటి రామారావు, ఎంపివో పి సూర్యనారాయణ, ఆర్ఐ ఎస్‌కె వహిదాబేగం, మండల సర్వేయర్ ఉమామహేష్, పంచాయితీ కార్యదర్శి పి సంపత్, తదితరులు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రులు పొంగులేటి, తుమ్మల



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి లోని శ్రీసీతారామ ఫంక్షన్‌హల్ నందు జరుగుతున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యెనికె జానకిరామయ్య మునిమనుమరాలు వివాహ మహోత్సవంకు బుధవారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రేస్ నాయకులు ఎంబి స్వర్ణకుమారి, సాధు రమేష్‌రెడ్డి, బండి జగదీష్ , నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, వెన్నపూసల సీతారాములు, మామిడి వెంకన్న, వంగవీటి నాగేశ్వరరావు, జెర్రిపోతుల సత్యనారాయణ, జెర్రిపోతుల అంజనీ, కడియాల నరేష్, కైలాసపు వెంకటేశ్వర్లు, మోర మల్లయ్య, కొండబాల రాంబాబు, గూడవల్లి రామబ్రహ్మం, గుండా బ్రహ్మం, నల్లాని మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్‌డే వేడుకలు




*నేలకొండపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:*

ప్రపంచ టైలర్ స్డేను పురస్కరించుకుని బుధవారం నేలకొండపల్లి నందు నవభారత్ టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామం వృధులలో వారు ర్యాలీ నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికి పంచారు. ఈ సందర్భంగా నవభారత్ టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విశ్వనాధం మాట్లాడుతూ రెడిమేడ్ వస్త్రాలు రావడంతో కుట్టుమిషన్‌లకు పని తగ్గిపోయి టైలరింగ్ వృత్తిదారులకు జీవనం సాగించడం చాలా కష్టతరంగా మారిపోయిందని ఆయన అన్నారు. కుట్టుమిషన్ వృత్తిదారులను రాష్ట్ర ప్రభుత్వం ఆర్దికంగా ఆదుకోవాలని ఆయన చెప్పారు. రేషన్‌కార్డులు, ఇళ్ళ స్దలాలు, పక్కాగృహ నిర్మాణాలు, ప్రభుత్వ సంక్షేమ పధకాలను టైలర్‌లకు వర్తింప చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నవభారత్ టైలర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తుమ్మ వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి అప్పారావు, టైలర్‌లు షేక్.దాదామియా, గౌస్, సుబ్బారావు, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొమరయ్య కుటుంబానికి ఆర్ధిక సాయం అందజేత



*కామేపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:*

ఇటీవల మృతి చెందిన కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామానికి చెందిన బొరిగొర్ల కొమరయ్య కుటుంబానికి దశదినకర్మ నిమిత్తం కాంగ్రెస్‌పార్టీ గ్రామ శాఖ ద్వారా రూ.10వేలను బుధవారం ఆర్దిక సాయం గా అందజేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ గ్రామ శాఖతో పాటు కాంగ్రెస్ పార్టీ అండదండలు ఉంటాయని, అధైర్య పడవద్దని వారికి మనోధైర్యం కల్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాగండ్ల వెంకటేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు మల్లెల వసంతరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు వల్లభనేని అశోక్, అనుమంచినేని రమేష్, దండుగుల నాగయ్య, మాలపోలు చంద్రశేఖర్, రమేష్, మల్లేష్, సైదులు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోతున్న రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

*వలిగొండ, ,ప్రభాతవార్త :*

భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులందరినీ ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో బునాది గాని కాలువలో నీరు లేకపోవడం వల్ల దానిపై ఆధారపడ్డ సుమారు 10 గ్రామాల్లో వరి పంటను సాగు చేస్తున్న రైతులు నీరు లేక భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎండిపోయి నష్టపోతున్న రైతులందరినీ ఆదుకోవాలని, మరొకవైపున నీరు సక్రమంగా లేకపోవడంతో మోటార్లు కాలిపోతున్నాయని, ప్రభుత్వం వెంటనే పంట నష్టపోయిన రైతులందరినీ గుర్తించి ఎకరానికి రూ.20వేలు ఇచ్చి ఆదుకోవాలని, బీబీనగర్ ముక్త అనంతారం గ్రామం వద్ద మూసి నీటిని బునాది గాని కాలువలోకి మళ్లించి పొట్ట దశలో ఉన్న పంటాలను కాపాడాలని, కరెంటు కోతలు లేకుండా 9 గంటల కరెంటును ఇవ్వాలని డిమాండ్ చశ్రారు. అదేవిధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో దేశాన్ని దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ సంస్థలకు అమ్మకానికి పెడుతున్న మోడీ బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు.

## సన్నాహక సభను విజయవంతం చేయండి...

### కొత్త లింగాల నుండి ఇల్లందుకు భారీ బైక్ ర్యాలీ



*కామేపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం బుధవారం నిర్వహించారు.గురువారం ఇల్లందులో జరగనున్న పార్లమెంట్ నియోజవకర్గ స్దాయి సన్నహాక సభను విజయవంతం చేయాలని కోరారు.సాయంత్రం 4గంటలకు ముఖ్య కార్యకర్తలతో సింగరేణి గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న సమావేశంలో రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్‌లు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.ఈ సభకు అన్ని గ్రామ శాఖల నుండి అత్యధికంగా ముఖ్య కార్యకర్తలను తరలిరావాలని కోరారు.మధ్యాహ్నం 3గంటలకు కొత్తలింగాల క్రాస్ రోడ్ నుండి ఇల్లందు వరకు బైక్ ర్యాలీ ఉంటుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్రకుమార్,షేక్ ఫత్తే మహమ్మద్ అన్నారు.ఈ సభలో ఎంపీటీసీ సభ్యులు రాంరెడ్డి జగన్నాథ్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవుండ్ల రామకృష్ణ, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు బి.అనురాధ, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన మహిళా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యాబోధన



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యాభోదన సాధ్యమవుతుందని ఇల్లెందు ఎంఈవో పిల్లి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని చల్లసముద్రం ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే కష్టపడి చదవాలని అన్నారు. బట్టీ విధానాన్ని వీడి సబ్జెక్టులపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. పాఠశాల వార్షికోత్సవ వేడుకను ప్రతి సంవత్సరం నిర్వహించడం పట్ల తల్లిదండ్రులు, విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న క్రమంలో విద్యార్థులు మంచి మార్కులు సాధించేలా చదువాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించి ఆటల పోటీల్లో గెలుపొందిన



విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సైన్స్, మాథ్స్, తెలుగు, హిందీ, ఆంగ్లం, సోషల్ సబ్జెక్టులపై విద్యార్థులు ప్రదర్శించిన నైపుణ్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

- విద్యార్థులకు తగిన ఏర్పాట్లు చేయాలి
- అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 28 – ప్రభాతవార్త:**

సింగరేణి మహిళా డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమేరాలను పరిశీలించారు. విద్యార్థులకు ఏర్పాట్లు చేసిన సౌకర్యాలు, నీటి వసతిని తనిఖీ చేశారు. పరీక్ష రాసే విద్యార్థులకు



అన్ని గదుల్లో గాలి, వెలుతూరు వచ్చేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని వారికి ఏ మాత్రం ఇబ్బందుల తలెత్తకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. మాస్ కాపీయింగ్ నిరోధించడానికి ప్రత్యేక స్క్వాడ్ టీములు, అందుబాటులో ఉంచామని కలెక్టర్ వివరించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పరీక్షల నిర్వహణ విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 36 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా మొదటి సంవత్సరం 10,200, ద్వితీయ సంవత్సరంలో 9277 మంది ఇంటర్ పరీక్షలు రాస్తున్నారని చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. ఆమె వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి, మహిళా కాలేజీ ప్రిన్సిపాల్ సంధ్యారాణి, జిల్లా ఇంటర్మీడియట్ పరీక్ష కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తొలిరోజు 900ల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదు

**ఖమ్మం,,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త ః**

ఇంటర్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభమైయ్యాయి. తొలిరోజు ఇంటర్ యొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లాలో జరిగిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షకు రెగ్యులర్ విద్యార్థులతో పాటు బ్యాక్ లాగ్ విద్యార్థులు కలుపుకొని మొత్తం 19,499ల మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 18,599ల మంది హాజరైయ్యారు. ఈ పరీక్షలకు 900ల మంది విద్యార్థులు హాజరు కాలేదు. జిల్లాలో మాల్ ప్రాక్టీస్ కేసులు ఒకటి కూడా నమోదు కాలేదు. నేటి నుంచి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఖమ్మం జిల్లాలో రెగ్యులర్ విద్యార్థులు 18,097ల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. 70సెంటర్లలో అధికారులు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, ఎటువంటి మానసిక ఒత్తిడికి లోను కాకుండా సజావుగా పరీక్షలు రాయాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి రవిబాబు విద్యార్థులకు సూచించారు. నిమిషం ఆలస్యమైన పరీక్షలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. సెల్ ఫోన్‌లు, ఎలక్ట్రికల్ వస్తువులు పరీక్ష హాల్‌లోకి తీసుకురావద్దని, డిజిటల్ గడియారాలకు అనుమతి లేదని, సాధారణ ముళ్ళు గడియారాలకు అనుమతి ఉంటుందని తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు సజావుగా జరుగుతున్నాయని, జిల్లా వ్యాప్తంగా ఎక్కడా కూడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షఖు హాజరై పరీక్షలు రాయాలని సూచించారు.

**నేటి నుంచి ఇంటర్ సెకండీయర్ పరీక్షలు ప్రారంభం**

**గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి...**

**పరీక్షకు హాజరుకానున్న 18097మంది విద్యార్థులు**

**నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ**

# జిల్లాలో సాధారణ ప్రసవాలను పెంచే దిశగా చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

**ఖమ్మం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త ః**



జిల్లాలో సాధారణ ప్రసవాలను పెంచే దిశగా ప్రణాళికాబద్ధ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సాదారణ ప్రసవాల పెంపుపై వైద్యాధికారులు, ప్రైవేట్ ఆస్పత్రుల గైనకాలజీ డాక్టర్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో సాధారణ ప్రసవాల శాతం పెంచేలా ప్రణాళికాబద్ధ చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో 56ప్రైవేట్ ఆస్పత్రులలో 2023వ సంవత్సరంలో 10,024ప్రసవాలు జరగగా, ఇందులో 7,748 (77,299) శాతం సి సెక్షన్ ఆపరేషన్‌తో జరగగా, 2,315 (23.099)శాతం మాత్రమే సాదారణ ప్రసవాలు జరిగాయి. ప్రైవేట్ ఆస్పత్రులలో 80శాతం వరకు సి సెక్షన్ ఆపరేషనన ద్వారా ప్రసవాలు జరుగుతున్నట్లు ప్రత్యేక కార్యాచరణతో సాదారణ ప్రసవాలు పెంచే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ దిశగా ప్రైవేట్ ఆస్పత్రులకు ఎదురౌతున్న సమస్యలపై దృష్టి పెట్టి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టి, సాధారణ ప్రసవాలు చేపట్టేలా ప్రభుత్వ యంత్రాంగం తరుపున వారికి సహకరించాలన్నారు. జిల్లాలో సాదారణ ప్రసవాలు పెంపొందించే దిశగా ప్రభుత్వ ఆస్పత్రులలో అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, ప్రైవేట్ ఆస్పత్రిలో సైతం సాధారణ ప్రసవాలు జరిగే విధంగా కృషి చేయాలని కలెక్టర్ కోరారు. అధికంగా సీజిరియస్ ఆపరేషన్ నిర్వహించడాన్ని సమర్వించమని కలెక్టర్ స్పష్టం చేశారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పసి పిల్లల ఆరోగ్యానికి రోగ నిరోధరక శక్తిని పెంపొందించేందుకు ప్రసవించిన తర్వాత మొదటి గంట సమయంలో అందించే ముర్రిపాలు కీలకపాత్ర పోషిస్తాయని, అధికంగా సీజిరియన్ ఆపరేషణ్ జగరడం వల్ల కేవలం 36శాతం పిల్లలకు మాత్రమే ముర్రిపాలు అందుతూన్నయని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణ ప్రసవం చేసే అవకాశం ఉన్నప్పటికీ చిన్న చిన్న కారణాలు చూపుతూ... సిజిరీయన్ ఆపరేషన్ల వైపు వెలుతున్నారని, వీటిపై దృష్టి పెట్టాలని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో జరిగే ప్రతి సీజెరీయన్ ఆపరేషన్‌కు సంబందించి సమగ్ర వివరాలు, నివేదిక సమర్పించాలని, ప్రతి నివేదికను ఆడిట్ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. గర్భం దాల్చింది మొదలు పరీక్షల కొరకు వైదుట్యల పర్యవేక్షణలో ఉంటారని, ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్దితిని పరీక్షిస్తూ, సాధారణ ప్రసవం ప్రయోజనాలు, సి సెక్షన్ ఆపరేషన్ల వల్ల కలిగే అనర్దాలపై గర్భిణీకి, గర్భిణీ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో గర్భిణీల వివరాలు వైద్యశాఖ దగ్గర ఉంటాయని, వాటి ప్రకారం చెకప్ ఏ రోజున చేయాల్సి



ఉంది... చేయించుకున్నారా..? లేదా అనేది ప్రతి గర్భిణీ విషయంలో ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. ఇడిడి ప్రకారం ప్రతి రోజు ఎంతమంది ఉన్నారు...? వారి ఆరోగ్య పరిస్దితిని గమనించాలని, సరైన సమయంలో ఆస్పత్రికి వచ్చేలా చూడాలన్నారు. 12 ఆస్పత్రులలో ఎక్కువగా సిజేరియన్ కాన్పులు జరగడం గమనించడం జరిగిందని, దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా ఆస్పత్రుల యాజమాన్యాలను కలెక్టర్ పేర్కొన్నారు. సాదారణ ప్రసవాల శాతం పెరగని ఆస్పత్రులపై తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా వైద్య, ఆరోగ్యాధికారి డా॥ సుబ్బారావు, జిల్లా ప్రభుత్వ ప్రదాన ఆస్పత్రి సూపరింటెండెంట్ ఎల్ కిరణ్, ఆర్ఎంవో రాం బాబు, డా॥ బాబు రత్నాకర్, డా॥ రాధిక, ప్రైవేట్ ఆస్పత్రుల గైనకాలజిస్టులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ నాగముత్యంను సన్మానించిన ఎస్పీ

**కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 28 – ప్రభాతవార్త:**



మేడారం జాతరలో సీపీఆర్ చేసి ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడని కానిస్టేబుల్ నాగముత్యంను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అభినందించారు. దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తూ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా బందోబస్తు నిమిత్తం వెళ్లిన కానిస్టేబుల్ అక్కడ అకస్మాత్తుగా గుండెపోటుతో పడిపో యిన వ్యక్తికి సమయస్ఫూర్తితో సీపీఆర్ చేసి ప్రాణాలను కాపాడిన విష యం విధితమే. సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రాణాలు కాపాడిన కాని స్టేబుల్‌ను జిల్లా ఎస్పీ తన కార్యాలయంలో సన్మానించారు. ప్రజలకు సేవ లు అందించడంలో ముందుండే పోలీస్‌శాఖలో పనిచేసే ప్రతీ ఒక్కరూ వైద్య పరంగా కూడా కొన్ని ప్రాథమిక విషయాలను తెలుసుకొని ఉండా లని సూచించారు. ఇందు లో భాగంగా సీపీఆర్ గురించి జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి శిక్షణను అందించేలా చర్యలు చేపట్టనున్నట్లు అన్నారు.

# భద్రాచలం ఆర్డీవోగా దామోదర్‌రావు

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం ఆర్డీవోగా పనిచేస్తున్న మంగీలాల్ బదిలీ అయ్యారు. ఈ మేరకు ఉన్నతాధికారులు ఉత్తర్వులు విడుదల చేశారు. నూతన ఆర్డీవోగా కే.దామోదర్‌రావును నియమించారు. ఆయన త్వరలోనే బాధ్యతలు స్వీకరిస్తారని తెలిసింది. త్వరలో ఎంపీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో హడావుడిగా ఈ బదిలీ జరిగినట్లు సమాచారం.

**–భద్రాచలం సీఐగా సంజీవరావు**

భద్రాచలం సీఐగా సంజీవరావు నియమితులయ్యారు. ప్రస్తుతం సీఐగా పనిచేస్తున్న ఆర్.వెంకటేశ్వర్లును చుంచుపల్లి బదిలీ చేస్తూ పోలీసు ఉన్నతాధికారులు ఉత్తర్వులు విడుదల చేశారు. అయితే ఆర్.వెంకటేశ్వర్లు గత వారం రోజుల క్రితమే సీఐగా జాయిన్ కాగా అతికొద్ది రోజుల్లోనే అతనికి బదిలీ కావడం గమనార్హం. త్వరలోనే సీఐ సంజీవరావు బాధ్యతలు స్వీకరిస్తారని సమాచారం.


# దేవస్థానంలో డొనేషన్ గోల ?

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఓ కాటేజీ నిర్మాణానికి సంబంధించిన వ్యవహారంలో డొనేషన్‌కు సంబంధించి బుధవారం రగడ చోటుచేసుకున్నట్లు విశ్వసనీయ సమచారం. హైద్రాబాద్‌కు చెందిన ఓ చారిటబుల్ ట్రస్ట్ వారు మూడున్నర ఏండ్ల క్రితం భద్రాచలంలో సత్రం కట్టిస్తామని ప్రపోజల్ తెచ్చినట్లు తెలిసింది. అయితే అప్పుడు దేవస్థానం అధికారులు వారికి తెలుపుతూ భక్తులు వద్ద విరాళాలు వసూలు చేస్తే అనుమతి ఇవ్వం అని పేర్కొన్నట్లు సమాచారం. అయితే దేవస్థానంలో కొందరు ఉద్యోగులు ఈ వ్యవహారంలో తలదూర్చి తాము అనుమతులు ఇప్పిస్తామని వారికి తెలపడంతో సదరు ఉద్యోగులకు ట్రస్ట్ సభ్యులు రూ.20లక్షలు ముందస్తుగా ఇచ్చినట్లు ప్రచారంలో ఉంది. అయితే ఈ విషయంలో చాలా ఏండ్లుగా రగడ చోటుచేసుకుని పరిష్కారం జరగకపోవడంతో డొనేషన్ ఇచ్చిన హైద్రాబాద్‌కు చెందిన వారు నిలదీయడంతో సదరు ట్రస్ట్ సభ్యులు బుధవారం భద్రాచలం దేవస్థానంకు చేరుకుని దీనిపై సదరు ఉద్యోగులను నిలదీయగా వారు కొంత మొత్తం సొమ్ము చెల్లించినట్లు ప్రచారంలో ఉంది. దీనిపై ఇంకా పూర్తి వివరాలు తెలవాల్సి ఉంది. అయితే ఈ విషయంపై దేవస్థానం ఈవో రమాదేవిని ప్రభాతవార్త అడగగా తాను అవుట్ ఆఫ్ స్టేషన్‌లో ఉన్నానని, జరిగిన విషయం తెలుసుకుని దర్యాప్తు చేస్తానని వెల్లడించారు.

# ఇంటర్‌మీడియట్ మొదటి రోజు పరీక్షలో 23 మంది గైర్హాజరు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్‌మీడియట్ మొదటి సంవత్సరం పరీక్ష బుధవారం ప్రారంభం అయ్యింది. మొదటి సంవత్సరం పరీక్షల్లో 305 మంది విద్యార్థులకు గాను 23 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు అయ్యారు. 282 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రంలో దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్‌రావు, ఎస్సై కేశవరావు పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. మొదటిరోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఈ పరీక్షా కేంద్రంలో ఛీఫ్ సూపరింటెండెంట్‌గా ప్రిన్సిపల్ ఎల్.వెంకటేశ్వర్లు వ్యవహరించారు.